# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,225 | పేజీలు -12 | ఆదివారం -14 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


# కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి ఢిల్లీలో ఆడుతున్నారు

## ఈటలకు పేరొస్తుందనే మెట్రోను అడ్డుకుంటున్నారు

- ★కుదిరితే ఓటు చోరీ.. లేదంటే సీటు చోరీ
- ★పవన్‌కు ఎంత స్వేచ్ఛ ఉందో... స్పందించే స్వేచ్ఛ మాకూ ఉంటుంది
- ★ఇదే ప్రస్తుతం భాజపా విధానం
- ★లేని కేసు అడ్డుపెట్టి మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరింపజేశారు
- ★గాంధీ భావజాలాన్ని అంతమొందించాలని చూస్తున్నారు
- ★తుమ్మిడిహెట్టి కోసం కేంద్రం మహారాష్ట్ర నుంచి 1,500 ఎకరాలు ఇప్పించలేదా?

హైదరాబాద్: కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి ఢిల్లీలో ఆడుతున్నారు. ప్రతి మంత్రితో తెలంగాణ గురించి మాట్లాడుతున్నానని చెబుతున్న ఆయన ఆ సమావేశాలకు నన్నెందుకు పిలుచుకెళ్లలేదో చెప్పాలి. కుట్రలు లేకపోతే నన్నెందుకు ఆహ్వానించకూడదు? నిజంగా ఆయన రాష్ట్ర సమస్యలపై ప్రధానమంత్రికి లేఖలు రాసి ఉంటే వాటిని బయటపెట్టమనండి. క్యాబినెట్ సమావేశాల్లో మాట్లాడి ఉంటే ఆ మీటింగ్ మినిట్స్ విడుదల చేయమనండి. రాష్ట్రంలో 8 మంది భాజపా ఎంపీలున్నారు. ప్రస్తుతం తుమ్మిడిహెట్టి ద్వారా తెచ్చే గోదావరి జలాలన్నీ వారి నియోజకవర్గాలకే వస్తాయి. అలాంటిది వారు మహారాష్ట్ర ప్రభుత్వంతో ఎందుకు మాట్లాడరు? ఆ ప్రభుత్వాన్ని ఒప్పించి 1,500 ఎకరాలభూమి ఇప్పించకపోతే రాజీనామా చేస్తామని ప్రకటిస్తే మోదీ ఇవ్వరా? మీనాక్షి విషయంలో కాంగ్రెస్‌వారే వెన్నుపోటు పొడిచారని భాజపా నాయకులు ఆరోపిస్తున్నారు. మిగతా 2 లో





## "వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రత్యర్థి బీజేపీనే

- ●వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేస్తుంది
- ●బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేయడం మాకు కలిసొచ్చింది
- ● రేవంత్‌రెడ్డి నిర్ణయాలు కాంగ్రెస్ మరో 20 ఏళ్లు అధికారంలోకి రాకుండా చేస్తుంది
- ●వ్యక్తిగతంగా రేవంత్ రెడ్డికి నాకు పంచాయితీలు లేవు
- ●కేసీఆర్ బస్సు యాత్ర అప్పుడే: కేటీఆర్

## భారత్ అరుదైన ఘనత.. ఖండాంతర క్షిపణులనూ అడ్డుకునే సామర్థ్యం!

- ఐసీబీఎం స్థాయి ముప్పును అడ్డుకునే సామర్థ్యం భారత్ సొంతం
- వరుసగా మూడు దీవీణ ఫ్లైట్ టెస్టులు సక్సెస్
- ఈ సామర్థ్యం ఉన్న అతికొన్ని దేశాల జాబితాలో భారత్
- నేవల్ యాంటీ-షిప్ మిసైల్ తొలి పరీక్ష విజయవంతం

ఢిల్లీ: రక్షణ రంగంలో భారత్ మరో కీలక మైలురాయిని చేరుకుంది. దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణులను గాల్లోనే అడ్డుకుని ధ్వంసం చేసే సామర్థ్యాన్ని డీఆర్‌డీఓ విజయవంతంగా పరీక్షించింది. సముద్రంలో మిగతా 2 లో







## అప్పుల కోసం వందల కోట్ల కమీషన్లు

- ▶▶ఆ కమీషన్లతోనే ముంబై బ్రోకర్ ఏకంగా విమానం కొన్నాడు
- ▶▶అన్నీ బయటపెడ్తాం: హరీశ్‌రావు
- ▶▶లిడ్‌క్యాప్, చేనేత సంస్థను కాదని గుజరాత్‌లోని మార్వాడీకి రూ. 2,000 కోట్ల కాంట్రాక్టు
- ▶▶కమీషన్ల అంశం తేలకపోవడంతోనే బడుల ప్రారంభం వాయిదా
- ▶▶మీనాక్షి నటరాజన్ కేసుకు సంబంధించి బీజేపీకి సమాచారం ఇచ్చింది రేవంత్‌రెడ్డి

## కూటమి ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు

### సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అయిందన్న షర్మిల

అప్పులు చేయడంలో ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోందని ఎద్దేవా

పాలన అంతా మాయాబజార్ లా కనిపిస్తోందని విమర్శ




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో... ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. మిగతా 2 లో

## యుద్ధాన్ని ముగించేందుకు సమయం ఆసన్నమైంది మిత్రమా!: నెతన్యాహుతో ట్రంప్

ఇరాన్‌తో ఒప్పందం కొన్ని రోజుల్లోనే కుదిరే అవకాశం



- నెతన్యాహుకు ట్రంప్ ఫోన్‌లో స్పష్టమైన సందేశం
- 60 రోజుల కాల్పుల విరమణకు ప్రతిపాదనలు
- హర్మూజ్ జలసంధి పునఃప్రారంభం ప్రతిపాదన
- అణు కార్యక్రమంపై ఇరాన్‌తో మరిన్ని చర్చలు

## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్.. కార్యకర్తలకు దిశానిర్దేశం

### సిరిసిల్లలో పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం

- ●కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
- ●తనపై కోపంతో స్థానిక నేతలను వేధించొద్దని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి
- ●ధాన్యం కొనుగోళ్లలో గన్నీ బ్యాగుల కొరతపై విమర్శలు



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్లలో నిర్వహించిన పార్టీ నాయకులు, మిగతా 2 లో

## మీరు అలా చేస్తే సింధు నీళ్లు రావు.. పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ సింగ్ వార్నింగ్!



- ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తే సింధు నీళ్లు అందకుండా చేస్తామని హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్
- పహల్గాం దాడి తర్వాత సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసినట్లు వెల్లడి
- రక్తం, నీళ్లు కలిసి ప్రవహించవన్న ప్రధాని మోదీ మాటలను గుర్తు చేసిన రక్షణ మంత్రి




## అమరావతి అభివృద్ధిపై అసత్య ప్రచారం చేయొద్దు

- ●రాజధాని నిర్మాణ వ్యయాలపై జగన్‌కు మంత్రి నారాయణ ఘాటు కౌంటర్
- ●గెజిటెడ్ అధికారుల నివాసాలకు చదరపు అడుగుకు రూ. 3,684 చొప్పున కేటాయించామన్న మంత్రి
- ●అమరావతిలో మొత్తం 69 వంతెనలు నిర్మిస్తున్నామని వెల్లడి

# పెట్టుబడులే లక్ష్యం..

## నేడు సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

- ★సింగపూర్ పర్యటనలో కీలక భేటీలు
- ★సింగపూర్ ప్రధాని, మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం
- ★అమరావతి నిర్మాణంపై సుర్బానా జురాంగ్ సంస్థతో చర్చలు
- ★2026 సీఐఐ భాగస్వామ్య సదస్సు రోడ్‌షోలో పాల్గొననున్న ముఖ్యమంత్రి



అమరావతి: ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సింగపూర్‌లో పర్యటించనున్నారు. జూన్ 14 నుంచి సాగే ఈ పర్యటనలో రాష్ట్రానికి, ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు సమీకరించడంపై ఆయన ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇందుకోసం నేడు ఉదయం బెంగళూరు నుంచి ఆయన సింగపూర్‌కు బయలుదేరి మిగతా 2 లో



## ట్రిపుల్ ఐటీ ప్రవేశాల ఫలితాలు విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్..

### ఇలా చెక్ చేసుకోండి!

- ▶ఆర్జీయూకేటీ ఆరేళ్ల బీటెక్ కోర్సు ప్రవేశాల ఫలితాలు విడుదల
- ▶2026--27 విద్యా సంవత్సరానికి 4,040 మంది విద్యార్థుల ఎంపిక
- ▶ఎంపికైన వారిలో 96.7% మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే
- ▶గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యమన్న విద్యాశాఖ మంత్రి లోకేశ్

## భారత సైన్యానికి కొత్త చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్



- కొత్త ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్
- జూన్ 30న బాధ్యతల స్వీకరణ
- ఉపేంద్ర ద్వివేది అదే రోజు రిటైర్
- 1986లో సైన్యంలో చేరిన సేథ్
- పలు కీలక కమాండ్లకు నాయకత్వం

## రజక మైనర్ బాలిక ను అత్యాచారం చేసి, నాలుగో ఫ్లోర్ నుండి తోసి వేసిన నిందితుడు గౌస్ పాషాను కఠినంగా శిక్షించాలి.

తెలంగాణ రజక అభివృద్ధి సంస్థ నల్లగొండ జిల్లా అధ్యక్షులు చిలుక రాజు సతీష్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .జూన్ 13. (లోకల్ గైడ్). ఖమ్మం జిల్లాలో 12 సంవత్సరాల రజక మైనర్ బాలికను అత్యాచారం చేసి అత్యాయత్నం చేసినటువంటి నిందితుడు గౌస్ పాషాను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా పోక్సో చట్టం ద్వారా నిందితుడిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ రజక అభివృద్ధి సంస్థ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు చిలకరాజు సతీష్ కుమార్ నిరసన ర్యాలీ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని ఒక అపార్ట్మెంట్లో రజక కుటుంబం వాచ్మెన్ గా పనిచేస్తూ ఉన్న సమయంలో 12 సంవత్సరాల మైనర్ బాలికను అదే అపార్ట్మెంట్లో ఉంటున్నటువంటి నిందితుడు గౌస్ పాషా మైనర్ బాలికను పిలిచి తన ప్లాట్ లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి నాలుగో ఫ్లోర్ నుంచి తోసేసినటువంటి నిందితుడు గౌస్ పాషా గౌస్ పాషా ని కఠినంగా శిక్షించాలని అని అన్నారు అదేవిధంగా హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మైనర్ బాలికను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైద్యం చేయించి ఆ కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవాలని అని అన్నారు. అదేవిధంగా మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిందితుడు గౌస్ పాషా ని కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లుట్ల సైదులు , ఊళ్లేందుల అంజయ్య , జిల్లా కార్యదర్శి పగిళ్ళ వెంకన్న , జిల్లా నాయకులు చర్లపల్లి మల్లేశం పట్టణ నాయకురాలు రేవెల్లి సునీత పట్టణ నాయకులు భీమనపల్లి శంకరయ్య , ఎల్లుట్ల రవి , బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి సత్యనారాయణ గౌడ్ , జిల్లా నాయకులు జెనిగా లింగస్వామి యాదవ్ , దొండ సాంబయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సై ట్లతో జాగ్రత్తగా ఉండాలి. ఎస్పీ వినీత్




నారాయణపేట జూన్ 13:ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతుల ను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలందరికీ అవగాహన, అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగల మని ఒక ప్రకటన తెలియజే శారు. ప్రస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియాలని అనేక అవగా హన కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందని ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవి స్తుందని వాటిని అడ్డుకోవ డానికి అప్రమత్తత ప్రధా నాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హవర్) లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యం గా వ్యవహరిస్తుంద ని తెలిపారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు విని యోగిస్తున్న నూతన పద్ధతు లు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తు న్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు ముఖ్యం గా డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇన్వె స్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీయాలి అనుకుంటే రాకుండా ఉంటాయని తెలియచేశారు.జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నేరాల పైన విస్తృతం గా అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ తెలి పారు.

## కోటకొండ రోడ్డు ను వెంటనే పూర్తి చేయాలి టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



నారాయణపేట జూన్ 13:అప్పక్ పల్లి. కోటకొండ కోయిల్ కొండ రోడ్డు అసంపూర్తి గా ఉన్న రోడ్డు ను వెంటనే పూర్తి చెయ్యాలనీ టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.రోడ్డు కోసం సిపిఐ యం ల్ మాస్ లైన్ పార్టీ చేస్తున్న పాదయాత్ర, మహా ధర్నా. రాస్తారోకో కు టి ఆర్ ఎస్ పార్టీ సంపూర్ణ మద్దత్తు ప్రకటిస్తున్నదని తెలిపారు.ఈ రోడ్లను వెంటనే పూర్తి చెయ్యాలి అని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డినీ డిమాండ్ చేస్తున్నాం ఈ ధర్నా కు రావాల్సింది గా సిపిఐ యం ల్ మాస్ లైన్ పార్టీ నాయకులు కాశినాథ్, నర్సింహా పార్టీ మండలం సెక్రటరీ, ఎదురింటి నర్సింహా జి పి వర్కర్స్ శనివారం టి ఆర్ ఎస్ పార్టీ నారాయణ పేట్ జిల్లా అధ్యక్షులు గవి నో ళ్ల శ్రీనివాస్ ని ఆహ్వానించారు. మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు శ్రీనివాస్ ఈ కార్యక్రమం లో నాయకులు విట్లపూర్ బీషాప్ప, నర్సింహా గుట్టల పాల్గొన్నారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

- ఎండిఆదేశానుసారంగా ఆర్టీసీ డిపో సిబ్బందితో గెట్ మీటింగ్
- ఆర్టీసీ సమ్మెలో మూడు డిమాండ్లు వికారాబాద్ డిపో మేనేజర్ నమ్రత



లోకల్ గైడ్, వికారాబాద్ :ఎండి ఆదేశాను ప్రకారం వికారాబాద్ డిపో ఉద్యోగులతో డిపో మేనేజర్ గేట్ మీటింగ్జరిగింది.. ఇందులో భాగంగా ఇటీవల జరిగిన ఆర్టీసీ సమ్మెలో భాగంగా మూడు ప్రధాన డిమాండ్లపై ఒప్పందం జరిగింది.. 2021 వేతన సవరణ, యూనియన్ ఎన్నికలు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ.. మొదటిగా 2021 వేతన సవరణ జూన్ మాసంలో అమలు చేయడం జరుగుతుంది అనగా జులై ఒకటో తారీఖు ఉద్యోగులు కొత్త వేతనాలు అందుకొని ఉన్నారు.. రెండవది ఆర్టీసీలో యూనియన్ సంబంధించి త్వరలో లేబర్ కమిషనర్ ఆదేశాలు ప్రకారం జరగనున్నాయి ఎందుకుగాను ఆర్టీసీ ఎన్నికల షెడ్యూల్ త్వరలో రాబోతుంది.. మూడవది గుర్తింపు యూనియన్ ఎన్నికల తర్వాత గుర్తింపు పొందిన సంఘం డైరెక్టర్ మరియు యాజమాన్యం తో కలిసి కమిటీ వేసి ప్రభుత్వంలో విలీన ప్రక్రియ మొదలు అవుతుందని డిపో మేనేజర్ నమ్రత తెలియజేశారు. కార్యక్రమంలో.... వికారాబాద్ డిపో మేనేజర్ నమ్రత ఎంఎఫ్ సురేందర్ సెక్యూరిటీ ఇంచార్జ్ నరసింహులు డిసి పెంటయ్య నాయక్ ఏ డి సి లు.. మనోహర్, ఎల్లయ్య, జీవీకే రెడ్డి మరియు వికారాబాద్ డిపో ఆర్టీసీ ఉద్యోగులు,కావలి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా పోలీస్ స్టేషన్ ఖమ్మం



లోకల్ గైడ్' ఖమ్మంఅక్రమ ఇసుక రవాణాపై వైరా పోలీసుల ఉక్కుపాదంవ్యవస్థీకృత నేరాలకు పాల్పడే ఇసుక మాఫియాపై కఠిన చర్యలుఅక్రమార్కులపై హిస్టరీ షీట్లు తెరిచేందుకు చర్యలు చెపట్టిన వైరా పోలీసులు ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి చెందిన సహజ వనరులైన ఇసుకను అక్రమంగా తరలిస్తూ.... ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగిస్తూ.. వ్యవస్థీకృత కార్యకలాపాలను కొనసాగిస్తున్న ఇసుక మాఫియాపై వైరా పోలీసులు మరోసారి ఉక్కుపాదం మోపారు.వైరా పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన వాహన తనిఖీలలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం దొనబండ రీచ్ నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, మైనింగ్ పర్మిట్లు, ట్రాన్స్పోర్ట్ చలానాలు, ఈ-వే బిల్లులు లేకుండా సుమారు 25 టన్నుల ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు.ఈ కేసులో ఖమ్మంకు చెందిన చల్లమల్ల వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు చల్లమల్ల సుమంత్ కుమార్, అలాగే లారీ డ్రైవర్ కొండేటి ఉపేందర్లను అరెస్టు చేశారు. ఇసుక రవాణాకు ఉపయోగించిన అశోక్ లేలాండ్ లారీ, ఎస్కార్ట్ వాహనంగా వినియోగించిన మహీంద్రా థార్ కారు, విక్రయాల కోసం ఉపయోగిస్తున్న టిప్పర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.దర్యాప్తులో నిందితులు ఆంధ్రప్రదేశ్లో తక్కువ ధరకు ఇసుకను కొనుగోలు చేసి, ఖమ్మం మరియు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయించి అక్రమ లాభాలు పొందుతున్నట్లు అంగీకరించారు.ఈ సందర్భంగా నిందితుల నేర చరిత్రను పరిశీలించగా, చల్లమల్ల సుమంత్ కుమార్పై మొత్తం 12 క్రిమినల్ కేసులు నమోదై ఉండగా, వాటిలో పలు కేసుల్లో శిక్షలు కూడా విధించబడ్డాయి. అదేవిధంగా, చల్లమల్ల వెంకటేశ్వరరావుపై ప్రస్తుతం నమోదైన ఈ కేసుతో కలిపి మొత్తం 4 కేసులు నమోదైనట్లు దర్యాప్తులో వెల్లడైంది. గతంలో కూడా అక్రమ ఇసుక రవాణా, దొంగతనం, మోసం వంటి నేరాల్లో వీరు ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు.అలవాటుగా నేరాలకు పాల్పడుతున్న ఇటువంటి వ్యక్తులపై హిస్టరీ షీట్లు ప్రారంభించడం, నిరంతర నిఘా ఏర్పాటు చేయడం, అవసరమైతే రౌడీ షీట్లు తెరవడం వంటి కఠిన చర్యలు చేపట్టబడతాయి.వైరా పోలీసుల కఠిన హెచ్చరికఅక్రమ ఇసుక తవ్వకం, రవాణా, నిల్వ, కొనుగోలు లేదా విక్రయాలలో పాల్గొనే వ్యక్తులు, వాహన యజమానులు, డ్రైవర్లు, సహకరించే మధ్యవర్తులు ఎవరైనా సరే చట్టం ముందు తప్పించుకోలేరు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే, పర్యావరణాన్ని దెబ్బతీసే ఇటువంటి కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు.ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా, వాహనాలను స్వాధీనం చేసుకోవడం, హిస్టరీ షీట్లు తెరవడం, పునరావృత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం వంటి చర్యలు కచ్చితంగా అమలు చేయబడతాయి.ప్రజలు కూడా అక్రమ ఇసుక రవాణా లేదా వ్యాపారం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి చట్ట పరిరక్షణలో భాగస్వాములు కావాలని వైరా పోలీసులు విజ్ఞప్తి చేశారు."అక్రమ ఇసుక మాఫియాకు వైరా పోలీసుల స్పష్టమైన హెచ్చరిక -- చట్టాన్ని ధిక్కరించే వారికి కఠిన శిక్షలు తప్పవు. అక్రమ ఇసుక రవాణా ఏ రూపంలోనైనా సహించబడదు."సారంగపాణి సాదుల.ఏసీపీ వైరా డివిజన్ ఖమ్మం..

## లంచాలు మాని అధికారులు ప్రజా సేవే లక్ష్యంగా పనిచే యాలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్



నారాయణపేట జూన్ 13:అధికారులు అవినీతికి పాల్పడకుండా ప్రజా సేవే లక్ష్యంగా పనిచేయాలని నారాయణపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బండి వేణు గోపాల్ ఒక ప్రకటనలో కోరారు.మహబూబాద్ జిల్లాలో లంచాలకు అల వాటు పడి, ప్రజలను ఇబ్బం దులకు గురిచేస్తున్న ఎంపీడీఓ సహా మరో అధి కారిని ఏసీబీ అధికారులు పట్టుకోవడం సిగ్గుచేటు అన్నారు. అయితేఅక్కడి ప్రాంత ప్రజలు ఆనందో త్సవంలో టపాకాయలు కాల్చుకోవడం చూస్తుంటే లంచాలతో ప్రజలను ఎంత పీడ్చుకొని తిన్నారో అర్థమ వుతుందన్నారు.ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులే అక్రమ వసూళ్లకు పాల్పడి తే సామాన్యుడి పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు, అనుమ తులు, ధృవపత్రాల కోసం కష్టపడి వచ్చే నిరుపేదలు, రైతులు, మహిళలు లంచం ఇవ్వలేక అవస్థలు పడుతు న్నారన్నారు.ఇది వ్యవస్థపై ప్రజలకున్న నమ్మకాన్ని సన్నగిల్ల చేసే చర్య అన్నారు. ఇలాంటి అవినీతి అధికా రులపై కఠిన చర్యలు తీసు కోవాలి, సస్పెండ్ చేసి వదిలేయకుండా న్యాయ స్థానం ముందు నిలబెట్టి శిక్ష పడేలా చూడాలన్నారు.ప్రభుత్వం "అవినీతి రహిత పాలన" అని చెబుతున్న సమయంలో ఇలాంటి ఘట నలు పాలనా యంత్రాంగా నికే మాయని మచ్చ అన్నా రు.ఇకనైనా జిల్లా అధికారు లు, ప్రజా ప్రతినిధులు స్పందించి, ప్రతి కార్యాల యంలో పారదర్శకత, జవా బుదారీతనం తీసుకురావా లన్నారు. ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుని ప్రజలనే దోచుకునే వారికి స్థానం లేదన్నారు.ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, నిజాయి తీగా పనిచేసే అధికారులను ప్రోత్సహించాలని అన్నారు.

## వర్షంలోనూ అప్రమత్తంగా సైబరాబాద్ పోలీసులు

-ప్రజలకు అండగా ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ సిబ్బంది ప్రత్యేక విధులు



సైబరాబాద్, జూన్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శనివారం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వర్ష పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా మోహరించి వాహనాల రాకపోకలను నియంత్రిస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటూ వాహనదారులకు అవసరమైన సూచనలు అందిస్తున్నారు. అదే విధంగా లా అండ్ ఆర్డర్ సిబ్బంది వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తున్నారు. నీరు నిలిచిన ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లవద్దని హెచ్చరిస్తున్నారు. అవసరమైన చోట్ల సహాయక చర్యలు చేపడుతూ ప్రజల భద్రతను కాపాడేందుకు కృషి చేస్తున్నారు. అత్యవసర పరిస్థితులలో తక్షణ స్పందన అందించేందుకు సైబరాబాద్ పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తోందని అధికారులు తెలిపారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రాకుండా ఉండాలని, వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని, ట్రాఫిక్ పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సైబరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. వర్షాల సమయంలో ప్రజల భద్రత, సౌకర్యాల కోసం సైబరాబాద్ పోలీసులు నిరంతరం సేవలందిస్తూ ప్రజాసేవలో తమ నిబద్ధతను చాటుకుంటున్నారు.

## బంట్వారం పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ.

- వికారాబాద్ డీఎస్పీ అంజయ్య.




లోకల్ గైడ్/బంట్వారం: మండల కేంద్రంలోని బంట్వారం పోలీస్ స్టేషన్ను వికారాబాద్ డీఎస్పీ అంజయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసుల వివరాలు, పరిపాలనా అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్థానిక ఎస్సై విమలను వివిధ అంశాలపై ప్రశ్నించి పోలీస్ స్టేషన్ పనితీరు, పెండింగ్ కేసులు, శాంతిభద్రతల పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం మండలంలోని రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులను పోలీస్ స్టేషన్కు పిలిపించి వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారి ప్రవర్తన, కార్యకలాపాలపై ఆరా తీసిన డీఎస్పీ, సమాజంలో శాంతియుతంగా జీవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి నేరాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించిన పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేశారు. తమ పోయిన మొబైల్ ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ అంజయ్య మాట్లాడుతూ...ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విమల, పోలీస్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## కేటీఆర్, హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకుడు..సంతోష్ ముదిరాజ్

-పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై విస్తృత చర్చ




శేరిలింగంపల్లి, జూన్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఇటీవల విదేశీ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని హైదరాబాద్కు తిరిగి వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటి రామారావును నందినగర్లోని ఆయన నివాసంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంతోష్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే మాజీ మంత్రి టి.హరీష్ రావును కూడా ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విదేశీ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని వచ్చిన కేటీఆర్కు సంతోష్ ముదిరాజ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, కార్యకర్తల పాత్ర, రాబోయే రాజకీయ పరిణామాలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ ముదిరాజ్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ స్థాపక అధ్యక్షుడు కెసిఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కేటీఆర్ నాయకత్వంలో పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి తాము నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాత్మకంగా పనిచేస్తామని తెలిపారు. రానున్న రోజులలో పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు బీఆర్ఎస్ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. ఈ భేటీ సందర్భంగా పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం, ప్రజలతో మరింత సన్నిహిత సంబంధాలు పెంపొందించే అంశాలపై కూడా సానుకూలంగా చర్చ జరిగినట్లు సమాచారం. సంతోష్ ముదిరాజ్ చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను కేటీఆర్, హరీష్ రావు అభినందిస్తూ భవిష్యత్తులో మరింత చురుకుగా పనిచేయాలని సూచించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## యువకుడి భవిష్యత్తు దెబ్బతిందంటూ ఎస్ఐపై ఎస్పీకి ఫిర్యాదు.

- రాజకీయ ఒత్తిళ్లకు లోబడి తన కుమారుడిపై ఎస్సై కేసు నమోదు చేశారంటూ తండ్రి ఆవేదన.
- హత్యాయత్నం కేసు నమోదు వల్ల పోస్టల్ ఉద్యోగ ఇంటర్వ్యూకు దూరమైన యువకుడు.
- కేసు నమోదు, దర్యాప్తుపై నిష్పాక్షిక విచారణ కోరుతూ ఎస్పీకి తండ్రి వినతి.



లోకల్ గైడ్/తాండూర్ వికారాబాద్ జిల్లా, పెద్దేముల్ మండల పరిధిలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదం నేపథ్యంలో తన కుమారుడి భవిష్యత్తు దెబ్బతిందంటూ మంబాపూర్ గ్రామానికి చెందిన మర్పల్లి శ్రీనివాస్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ)కు శనివారం ఫిర్యాదు చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు లోబడి పెద్దేముల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ తన కుమారుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్కు పంపించారని ఆయన ఆరోపించారు. బాధితుడు మర్పల్లి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 2న మంబాపూర్ గ్రామానికి చెందిన మర్పల్లి అనిర్వేష్ (20) స్కూటీపై గ్రామంలో వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన బుల్లెట్ మోటార్ సైకిల్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ కిందపడగా, బుల్లెట్ నడుపుతున్న జాఫర్కు చేతికి స్వల్ప ఫ్రాక్చర్ అయినట్లు తెలిపారు.ఈ ఘటనకు సంబంధించి జాఫర్ సోదరుడు మోహిజ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టకుండా అనిర్వేష్పై హత్యాయత్నం కేసు నమోదు చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తు జరిగిన సంఘటన మాత్రమేనని, ఎలాంటి దురుద్దేశం లేదని వివరించినప్పటికీ పోలీసులు పట్టించుకోలేదని వారు వాపోతున్నారు.ఈ కేసులో అనిర్వేష్ను ఈ నెల 8న రిమాండ్కు పంపడంతో, మరుసటి రోజు నిర్వహించాల్సిన పోస్టల్ శాఖ ఉద్యోగ ఇంటర్వ్యూకు హాజరుకాలేకపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కోల్పోవడంతో పాటు అతని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు గాయపడిన జాఫర్, ఫిర్యాదుదారుడు మోహిజ్ మరియు వారి కుటుంబ సభ్యులు కూడా ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, ఎలాంటి హత్యాయత్నం జరగలేదని చెబుతున్నారని మర్పల్లి శ్రీనివాస్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అవసరమైతే వారిని అధికారుల ఎదుట హాజరుపరచడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.పెద్దేముల్ ఎస్ఐ వ్యవహారశైలి, కేసు నమోదు విధానం, దర్యాప్తు మరియు రిమాండ్ ప్రక్రియపై నిష్పాక్షిక విచారణ జరిపించాలని ఎస్పీని కోరారు. హత్యాయత్నం కేసు నమోదు వెనుక వాస్తవాలను వెలికితీయడంతో పాటు విధి నిర్వహణలో లోపాలు లేదా అధికార దుర్వినియోగం జరిగి ఉంటే సంబంధిత అధికారిపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఘటన ప్రస్తుతం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఒక సాధారణ రోడ్డు ప్రమాదం కేసు కారణంగా యువకుడి ఉద్యోగ అవకాశం కోల్పోవడం, భవిష్యత్తు అనిశ్చితిలో పడటం పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా?

- ఈదురుగాలులతో రహదారిపై పడిన చెట్టు.
- వారం రోజులైనా తొలగించని వైనం.
- ప్రజల ప్రాణాలతో చెలగాటమా అంటూ వాహన దారుల ఆందోళన.




లోకల్ గైడ్ తాండూర్:పెద్దేముల్ మండలంలోని ఘాజీపూర్ గ్రామ శివారులోగల కోళ్ల ఫారం సమీపంలో గత వారం రోజుల క్రితం ఈదురుగాలులతో కూడిన వర్షానికి చెట్టు రహదారిపై కూలి పడింది. అయితే ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఆ చెట్టును తొలగించకపోవడం పట్ల వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగితే తప్ప అధికారులు, పాలకులు స్పందించరా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆశ్చర్యమేమిటంటేఈ రహదారి గుండా నిత్యం మండలాధికారులు, వివిధ శాఖల అధికారులు ప్రయాణం చేస్తూ ఉంటారు. అయినప్పటికీ కళ్లముందే ప్రమాదకర పరిస్థితి కనిపిస్తున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రహదారిపై కూలిన చెట్టు కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడడమే కాకుండా...ద్విచక్ర వాహనదారులు, రైతులు, సాధారణ ప్రజలు ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోందని స్థానికులు,వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారిందని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని వాహనదారులు వాపోతున్నారు.రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను తొలగించి రహదారిని సురక్షితంగా మార్చాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు ,పాలకుల పైన ఉన్నప్పటికీ, ఇప్పటివరకు చర్యలు లేకపోవడం బాధాకరం అని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చెట్టును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## సిద్దిపేట సీఐ మహేందర్, ఎస్ఐ నర్సింలను సత్కరించిన జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులు



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జూన్ 13:జాతీయ మానవ హక్కుల కమిటీ (చీఎ=జ) సభ్యులు, ప్రతినిధులు శనివారం సిద్దిపేట ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సీఐ) మహేందర్ గారిని, ఎస్ఐ నర్సిం గారిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.ఈ సందర్భంగా సీఐ మహేందర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకుండా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని,



బాధితులకు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి, శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.జాతీయ మానవ హక్కుల కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ సంస్థ నిరంతరం పనిచేస్తుందని, అన్యాయానికి గురైన వారికి న్యాయం జరిగేలా పోరాడుతామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖతో సమన్వయంతో పనిచేస్తూ బాధితులకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నెమలి సుభాష్ గౌడ్, ఉపాధ్యక్షులు ప్రభురాజ్, జనరల్ సెక్రటరీ కార్తిక్ రెడ్డి, సలహాదారు ఎర్రవెల్లి సంపత్ రెడ్డి, గౌరవ సలహాదారులు రాములు, టౌన్ కమిటీ అధ్యక్షురాలు సునీత, సుజాత, రామ్ గోపాల్, వెంకటలక్ష్మి, కొయ్యడ చందు, రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నగలు మెరిపిస్తామంటూ మోసం.. 8 గ్రాముల బంగారం కాజేసిన కేటుగాళ్లు



తొగుట,(లోకల్ గైడ్) జూన్ 13 (న్యూస్):బంగారం, వెండి ఆభరణాలను కొత్తవాటిలా మెరిపిస్తామంటూ ఇద్దరు యువకులు మహిళలను నమ్మించి భారీ మోసానికి పాల్పడిన ఘటన సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో వెలుగుచూసింది.వివరాల్లోకి వెళితే, ఇద్దరు యువకులు గ్రామంలో ఇళ్లకు తిరుగుతూ ప్రత్యేక పౌడర్, రసాయన ద్రావణాలతో బంగారం, వెండి నగలను శుభ్రం చేస్తామని చెబుతూ మహిళల విశ్వాసాన్ని సంపాదించారు. ఈ క్రమంలో ఓ మహిళ ఇంటికి వెళ్లిన వారు ముందుగా ఆమె చేతులపై పౌడర్ వేసి తమపై నమ్మకం కలిగించారు.అనంతరం మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడు, మరో మహిళకు చెందిన వెండి పట్టీలను శుభ్రం చేస్తామంటూ రసాయన ద్రావణంలో ముంచారు. కొద్దిసేపటి తర్వాత వాటిని తిరిగి ఇచ్చి అక్కడి నుంచి వెళ్లిపోయారు.అయితే నగల బరువు తగ్గినట్లు అనుమానం వచ్చిన బాధితులు స్థానిక బంగారు దుకాణంలో తూకం వేయించగా, రసాయనాల సహాయంతో సుమారు 8 గ్రాముల బంగారాన్ని కరిగించి కాజేసినట్లు గుర్తించారు. దీంతో బాధితులు వెంటనే పోలీసులను ఆశ్రయించారు.సమాచారం అందుకున్న తొగుట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు అపరిచితుల మాటలు నమ్మి తమ విలువైన ఆభరణాలను అప్పగించవద్దని పోలీసులు సూచించారు.

## కాశిరెడ్డి గూడలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ రామలింగం గౌడ్

పది లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూఖ్నగర్ మండలం కాశిరెడ్డి గుడా గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ రామలింగం గౌడ్ ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. దాదాపు పది లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడం జరిగింది. భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది.అనంతరం సర్పంచ్ రామలింగం గౌడ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు మరియు గ్రామ అభివృద్ధి తమ ముఖ్య లక్ష్యం అని అన్నారు. గ్రామంలోని ప్రతి రోడ్డు మరియు ఇతర ఈ సమస్యలైనా సత్వరమే పరిష్కరించే విధంగా గ్రామ అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటానని చేసే పనులను కూడా నాణ్యమైన పనులుగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామలింగం గౌడ్ మరియు ఉప సర్పంచ్ శ్రీశైలం మరియు వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ దీన శంకర్ మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బిఎల్ఏలకు ఎస్ఐఆర్ పై అవగాహన.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు,టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డిలు నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు,ఎస్ఐఆర్ కార్యక్రమాలపై శనివారం సన్నాహాక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటున్న ప్రతీ కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామని,భవిష్యత్తులో రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వంలో వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.అదేవిధంగా ఈసారి బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం మొత్తం డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న సందర్భంగా ఆయా బూత్ ఇంచార్జిలు సభ్యత్వాలను పకడ్బందీగా నిర్వహించాలని,అదేవిధంగా ప్రభుత్వ కార్యక్రమమైన ఎస్ఐఆర్ కార్యక్రమంలోను బిఆర్ఎస్ బిఎల్ఎ లు అప్రమత్తంగా ఉంటు అధికారులతో సమన్వయం చేసుకొని కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్,మాజీ కౌన్సిలర్ లు ఏలూరి వెంకటేష్,రేవెల్లి విజయ్,పలువురు బూత్ ఇంచార్జిలు,బిఎల్ఎలు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల అభివృద్ధికి, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే నాగరాజు.....



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్13(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ,గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, మహిళల ఆర్థిక సాధికారత, ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం రోజున హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామంలో వివో భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం అనంతసాగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన వివో భవనాన్ని ప్రారంభించి, గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ మహిళలు స్వయం



సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు, సమాజానికి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళ సంఘాలకు శాశ్వత వేదికగా వివో భవనాలు ఉపయోగపడతాయని, సంఘాల సమావేశాలు, పొదుపు కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు ఈ భవనాలు కేంద్ర బిందువుగా మారనున్నాయని తెలిపారు..మహిళా సంఘాలు బలోపేతం కావడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టం అవుతుందని, మహిళల సాధికారతే కుటుంబాలు, గ్రామాలు, రాష్ట్ర అభివృద్ధికి మూలస్తంభమని ఆయన పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వేలాది మంది మహిళలు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు పొందుతున్నారని, ప్రభుత్వం వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు...అదేవిధంగా, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం, గ్రామస్థుల సమస్యలను స్థానికంగానే పరిష్కరించడం, అభివృద్ధి కార్యక్రమాల అమలును సమర్థవంతంగా నిర్వహించడం కోసం ఆధునిక సదుపాయాలతో గ్రామపంచాయతీ భవనాలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు...గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తోందని, రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్య, ఆరోగ్య రంగాలతో పాటు మహిళా సాధికారత, గ్రామీణ పరిపాలన బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు...గ్రామాల అభివృద్ధి కేవలం భవనాల నిర్మాణంతో ముగిసిపోదని, వాటిని ప్రజలకు ఉపయోగపడేలా సద్వినియోగం చేయడం కూడా అందరి బాధ్యత అని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని, మహిళా సంఘాలు మరింత చైతన్యంతో ముందుకు సాగి గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు...

# ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంది

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.శనివారం దండేపల్లి మండలం గూడెంలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతు దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తుందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి 2వేల 216కోట్ల రూపాయలతో చర్యలు తీసుకుంటున్నామని,సరస్వతి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించామని,రాబోవు గోదావరి పుష్కరాలలో పుష్కర ఘాట్ల నిర్మాణం,అవసరమైన వసతుల కొరకు1వేయి కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు.బాసర నుండి భద్రాచలం వరకు 802కోట్ల రూపాయలతో ఆధ్యాత్మిక కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజల ఆకాంక్ష మేరకు 70కోట్ల రూపాయల నిధులతో గూడెం దేవాలయ అభివృద్ధికి చర్యలు



తీసుకుంటున్నామని తెలిపారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని,పిప్రి వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి చే గూడెం ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి 37రోజుల వ్యవధిలోనే పనులు చేపట్టినట్లు తెలిపారు.రాష్ట్రంలో ఆధ్యాత్మిక క్షేత్రాల పునరుద్ధరణకు భారీగా నిధులు మంజూరు చేసామని,రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.రైతు సంక్షేమం,వ్యవసాయ రంగ అభివృద్ధిలో భాగంగా గూడెం గుట్ట పరిధిలో 74కోట్ల రూపాయల అంచనా వ్యయంతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు భూమి పూజ చేసినట్లు తెలిపారు.విద్యా,వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.అన్ని రంగాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో విద్య,వైద్యం,వ్యవసాయ,ఆధ్యాత్మిక రంగాల అభివృద్ధిలో నియోజకవర్గ శాసనసభ్యులు కృషి అభినందనీయమని తెలిపారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు భవిష్యత్తులో ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి మాట్లాడుతు దేవాదాయ శాఖ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు.రాబోవు గోదావరి పుష్కరాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిధులు కేటాయించి పనులు చేపట్టినట్లు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతు గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా మంచిర్యాల నియోజకవర్గంలో ఏ ఒక్క పంట ఎండిపోలేదని,ప్రకృతితో కలిసి జీవిస్తున్నామని తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని దండేపల్లి,లక్సెట్టిపేట,హాజీపూర్ మండలాలతో పాటు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.అనంతరం పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 9 కోట్ల 70 లక్షల రూపాయల మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ సంఘ భవనాల నిర్మాణం,లక్సెట్టిపేట మున్సిపల్ పరిధిలో 2కోట్ల 30లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో సిసి రోడ్డు పనులు,2కోట్ల రూపాయలతో మురుగునీటి కాలువ నిర్మాణ పనులు,దండేపల్లి మండలం గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం పరిధిలో 58కోట్ల రూపాయల అంచనా నిధులతో ఆలయ పున:నిర్మాణం,ఇతర అభివృద్ధి పనులు,లక్సెట్టిపేట,దండేపల్లి మండలాలలోని మోదెల,ద్వారక,గుడి రేవు గ్రామాల సమీపంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎడమవైపున 74కోట్ల 40లక్షల రూపాయల అంచనా నిధులతో మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి,ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్స్,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,రాష్ట్ర షెడ్యూల్ తెగలు,గిరిజన,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర రవాణా,వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ,శాసనమండలి సభ్యులు దండే విఠల్,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మంచిర్యాల, భూపాలపల్లి,రామగుండం నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,గండ్ర సత్యనారాయణ,మక్కన్ సింగ్ ఠాకూర్,మంచిర్యాల, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు ధర్ని మధుకర్,మహంకాళి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తక్షణ సహాయ నిమిత్తం 50,000 అందించిన ఎమ్మెల్యే



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) ఖమ్మం జిల్లాలోని రాపర్తి నగర్‌లో జరిగిన ఘటనలో తీవ్ర గాయాలపాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పరామర్శించారు. ఈ దారుణ ఘటనలో, మహమ్మద్ గౌస్ అనే 49 ఏళ్ల స్థానిక డ్రైవర్, 12 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడి , ఆమెను ఒక అపార్ట్‌మెంట్ భవనం పైకప్పు పైనుంచి కిందకు తోసేశాడు.ఈ సంఘటన 2026 జూన్ 6వ తేదీన జరిగింది .ఆ మైనర్ బాలిక కొత్తగూడెం నుండి అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న తన తాతను కలవడానికి వచ్చింది. నిందితుడు ఆమెను ఒక మూలకు నెట్టి, లైంగికంగా వేధించడానికి ప్రయత్నించాడు. ఆమె ప్రతిఘటించి కేకలు వేయడంతో, తన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి అతను ఆమెను భవనం పైనుంచి తోసేశాడు. మొదట ఆమె ప్రమాదవశాత్తు పడిపోయిందని వారు భావించారు. ఆమె వెన్నెముక, చేతులు, పక్కటెముకలకు తీవ్రమైన పలు విరుగుళ్లతో పాటు, అంతర్గత గాయాలకు కూడా గురైంది. జూన్ 8, 2026న, ఆమె ఆసుపత్రిలో స్పృహలోకి వచ్చి, జరిగిన దారుణాన్ని తన కుటుంబానికి వివరించినప్పుడు అసలు నిజం వెలుగులోకి వచ్చింది.ఇట్టి విషయం తెలుసుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రికి వెళ్ళి బాధితురాలిని పరామర్శించారు. తక్షణ సహాయంగా 50,000/- అందించారు. ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తామని అలాగే నిదితుడి పై కఠిన చర్యలు తీసుకుంటామని బాలికా తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకులు సంపత్ కుమార్, ఎన్.రాజు, ఏం. ఎన్.రావు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో క్రికెట్ అభివృద్ధికి పూర్తి సహకారం......

ఎమ్మెల్యే గడ్డం వినోద్.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ప్రాంతంలో క్రికెట్ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సాయ సహకారాలు అందిస్తానని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంతంలో శ్రీ మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ నిర్మించిన 3వ క్రికెట్ పిచ్ ను శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పట్టణంలో మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తుందని తాము కూడా ఇందులో పాలుపంచుకుంటామని అన్నారు.అకాడమీకి కావాల్సిన సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతు ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే అండర్14,అండర్17క్రికెట్ పోటీలను ఈసారి బెల్లంపల్లిలో నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ స్వాతి కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు నాతరి స్వామి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్,బెల్లంపల్లి ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం రాజేష్,న్యాయవాది నల్లుల సంగీత,అకాడమీ నిర్వాహకులు అల్లం వెంకటేశ్వర్లు,జాడి శేఖర్,గౌతమ్,పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో నిర్వహించిన బీఎల్ఏ ల శిక్షణ శిబిరంలో పాల్గొన్న సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్ చార్జ్, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి గారు, పలువురు ప్రముఖులు



లోకల్ గైడ్' ఖమ్మంనేడు.. వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్‌లో ఉన్న సాగి రామకృష్ణ కమిటీ హాల్‌లో సికింద్రాబాద్ డీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన మరియు శిక్షణ శిబిరం కార్యక్రమానికి సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్ చార్జ్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గారు, జూబ్లీహిల్స్



ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ గారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సవంత్ గారు, మహ్మద్ అజహరుద్దీన్ గారు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ గారు, సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు దీపక్ జాన్ గారు, శిక్షణ కార్యక్రమ నిర్వాహకురాలు ధనలక్ష్మి గారు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గారు, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గారు, ప్రముఖులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి దీూాలే వెన్నెముక అని, పార్టీ బలోపేతం మరియు ఓటర్ల జాబితా పరిరక్షణలో వారి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి దీూా క్రియాశీలకంగా పనిచేస్తూ ఓటర్ల సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో ముందుండాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 12 డివిజన్ల పరిధిలో ప్రజలకు మరింత చేరువయ్యేలా 25 దీూా కార్యాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యాలయాలు ఓటర్లకు అవసరమైన సేవలు, మార్గదర్శకత్వం అందించే కేంద్రాలుగా పనిచేస్తాయని పేర్కొన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో కోట్లాది మంది ఓటర్ల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడిన సంఘటనలను ప్రస్తావిస్తూ, ప్రజల్లో ఓటు హక్కు పై చైతన్యం నింపేలా, ప్రజాస్వామ్య వ్యవస్థపై సరైన అవగాహన కల్పించేలా బీఎల్ఏలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## నిమ్స్ నూతన డైరెక్టర్ డా. రాహుల్ దేవ్ రాజ్ కు శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఇటీవల పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ గా నియమితులైన డా.రాహుల్ దేవ్ రాజ్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పేరు,ప్రఖ్యాతలు కలిగిన నిమ్స్ ఆసుపత్రికి వచ్చే పేదలకు ఉత్తమ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్. రాజు,సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు గ్రామం మాల ఎడ్యుకేషన్ సొసైటీ కమిటీ ఎన్నిక



నారాయణపేట జూన్ 13: మాగనూర్ మండలం కొల్లూరు గ్రామ మాల ఎడ్యుకేషన్ సొసైటీ కమిటీ నీ శనివారం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్ను కున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు పాలెం వెంకట య్య మాట్లాడుతూ తెలంగా ణలో మాలలకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ మాలల సమగ్ర సర్వేను మళ్ళీ చేయాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు .మాలలను గతంలో సమగ్ర సర్వేలో తప్పుగా నమోదు చేయడం జరిగిందని అన్నా రు.అగ్రవర్ణ కులాల వారు రాజకీయ ప్రయోజనాల కోసం మాలలను ఉమ్మడి రిజర్వేషన్ నుండి విడదీసి తీవ్ర అన్యాయానికి గురి చేశారు అని అన్నారు. మాలలంతా ఐక్యమై మనకు మనమే స్వతగా అభివృద్ధి చెందడానికి చదువుపై శ్రద్ధ వహించాలని అన్నారు. మాలలకు ప్రభుత్వం నుండి ప్రత్యేకమైన నిధులను కేటా యించాలని వాటిని పార దర్శకంగా మాలలకే అందే టట్లు చేయాలని అన్నారు. కోల్పూర్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు వై రంగప్ప ఉపాధ్యక్షులు డి కుర్మయ్య ,ఎర్ర జిందప్ప,ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసులుఆర్గనైజింగ్ సెక్రటరీబి మహదేవ్ ,కోశాధికారికే రాఘవేంద్ర,కార్యవర్గ సభ్యులు బి రాజు , నర్సింలు , మునిస్వామి , బి సురేష్ , నరేష్ , ముని కుమార్ , కే భాస్కర్ , డిబి కుర్మయ్య , డి హనుమంతు , డి రాము , ఆనంద్ , డి వెంకటేష్ ఎన్నికయ్యా రు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ ముద్దు రాములు మాల ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బండారి చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులు ఎర్ర కృష్ణ ముడుమాల్ గ్రామ అధ్యక్షుడు కె .మహాదేవ్ పాల్గొన్నారు

## చొప్పకట్లపాలెంలో రెండు బోర్ వెల్స్ రిపేర్.... -- గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో...




బోనకల్ జూన్ 13 .:బోనకల్ మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం రెండు బోర్ వెల్స్ రిపేర్ చేశారు. స్థానిక భక్తాంజనేయ స్వామి దేవాలయం, ఎస్.సి కాలనీలో మర్రి వీరబాబు ఇంటిదగ్గర బోర్ పంపులు గత కొంత కాలంగా మరమ్మతులు లేకపోవడంతో ఉపయోగం లేకుండా మూలన పడ్డాయి. ఈ రెండింటినీ మరమ్మతులు చేసి వాడకంలోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, బీ.ఆర్.ఎస్ గ్రామ నాయకుడు కాటేపల్లి చంద్రశేఖర్, సిపిఎం ఒకటవ గ్రామ శాఖ కార్యదర్శి బండి శ్రీనివాసరావు, ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ బొగ్గారపు రామచంద్రయ్య, కమిటీ సభ్యులు సాతెల్లి ఈశ్వరాచారి, పూజారి వజ్రాల రాధాకృష్ణ,శివాలయం చైర్మన్ తాళ్లూరి రామారావు, గ్రామస్తులు ఏడునూతల నేతాజీ, పుసులూరి వెంకటేశ్వర్లు,మండెపుడి మోహన్ రావు, కొర్లపాటి జోగయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది బోయన సుధాకర్, కొత్తపల్లి రమేష్, షేక్ హస్సాన్ సాహెబ్, మిషన్ భగీరథ వాటర్ మెన్ అబ్బూరి ప్రసాద్, మెకానిక్ నిమ్మతోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



లోకల్ గైడ్' ఖమ్మంజిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదుజూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్న బీఎల్‌వోలుప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలిజర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేసి మీడియా ప్రతినిధులతో ముఖా ముఖి మాట్లాడిన జిల్లా కలెక్టర్ఖమ్మం, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడటమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.శనివారం కలెక్టరేట్ లో జర్నలిస్టులకు మంజూరై ప్రింట్ అయిన అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అందజేశారు. అంతకుముందు మీడియా ప్రతినిధులతో ప్రత్యేక ఇంటరాక్షన్ నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 సంవత్సరాల తర్వాత ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 2002 నాటి ఓటరు జాబితాతో ప్రస్తుత ఓటరు జాబితాను మ్యాపింగ్ చేయగా జిల్లాలో సుమారు 80 శాతం ఓటర్లు లింక్ అయ్యారని తెలిపారు. ఈ మ్యాపింగ్‌లో సుమారు 30 శాతం అనామలీలు గుర్తించబడగా, వాటన్నింటినీ క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి ధృవీకరిస్తామని చెప్పారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరు నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ అయిన ఓటర్లు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని సూచించారు. ఫారం సమర్పించని పక్షంలో ఓటరు హక్కు కోల్పోయే అవకాశం ఉండవచ్చని, అందు వల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బీఎల్‌వోకు ఫారం అందించాలని కోరారు.ఇంటి పేర్లు, తండ్రి-కొడుకు పేర్లలో పోలికలు, వయస్సు వ్యత్యాసాలు తక్కువగా ఉండటం, ఇతర వివరాల్లో తేడాలు వంటి కారణాలతో, పేర్లలో లోపాలు ఉన్నా, ఇంటి పేరు మారినా, వ్యక్తిగత వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నా అనామలీలుగా నమోదయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు.ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పోలింగ్ స్టేషన్ పరిధిలోని అనామలీల జాబితాను తీసుకొని సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ప్రతి కేసును క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవసరమైన పత్రాలు స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారాలతో భద్రపరచాలని ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు.మ్యాపింగ్ కాని ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంతో పాటు ఎన్నికల సంఘం ఆమోదించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని తెలిపారు. అన్‌మ్యాప్డ్ ఓటర్ల ప్రస్తుత నివాస స్థితి, గ్రామంలో ఉన్నారా లేదా, జీవించి ఉన్నారా, మరణించారా, శాశ్వతంగా వలస వెళ్లారా వంటి వివరాలను సేకరిస్తామని తెలిపారు. 1987 జూలై 1కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఎవరి అయినా ఒకరి జనన లేదా గుర్తింపు పత్రం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి, తల్లి ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు కల్పించడం భారతదేశ బలమన్నారు. ఓటు హక్కు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని సూచించారు.ఈ సందర్భంగా రైతు అంశాలపై స్పందిస్తూ, ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణాన్ని కొంత మేర తగ్గిస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, ముఖ్యంగా కాలువల టెయిల్ ఎండ్ ప్రాంతాలు, బోర్‌వెల్ ఆధారిత గ్రామాల్లో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మీడియా ద్వారా ఇట్టి అంశాలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడుహనుమకొండలో టి ఎస్ డి ఎఫ్ సదస్సు

### విలువలతో కూడిన ప్రత్యామ్నాయ రాజకీయాలను నిర్మిద్దాం

### తెలంగాణ సర్వజన డెమోక్రటిక్ ఫోరం సమాలోచన సదస్సును జయప్రదం చేయండి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్13(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ రాష్ట్రంతో పాటు భారత దేశంలోనూ ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక రాజకీయ స్థితిగతులపై చర్చించి రాజ్యాంగ విలువలతో కూడిన ప్రత్యామ్నాయ రాజకీయాలను నిర్మించడం కోసం నేడు (ఆదివారం) హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో జరుగు సమాలోచన సదస్సుకు మేధావులు, సామాజిక వేత్తలు, ప్రజా సంఘాల నాయకులు, మహిళలు, విద్యార్థి, కార్మిక, కర్షక నాయకులు కదలి రావాలని తెలంగాణ సర్వజన డెమోక్రటిక్ ఫోరం సమన్వయకర్త ధారావత్ ప్రేమ్ చంద్, డెమొక్రటిక్ మాస్ మూమెంట్ రాష్ట్ర నాయకులు దూడల సాంబయ్య, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, ప్రజాస్వామిక వాది డాక్టర్ రాజ్ మహ్మద్ లు పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రికేయ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న వనరుల పరాయికరణ, పెరుగుతున్న పేదరికం నిరుద్యోగం, అవినీతి పౌర హక్కులను కాపాడడం, ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువలను అమలుపరచడం లాంటి ప్రధాన అంశాలపై ప్రజలను చైతన్యవంతులను చేసి విలువలతో కూడిన ప్రత్యామ్నాయ రాజకీయాలను నిర్మితం చేయాల్సిన అవసరం ఏర్పడిందని, ఇంతకాలం ప్రజా చైతన్యం ఒక దోపిడి పార్టీని గద్దె దించి ఇంకొక దోపిడి పార్టీని గద్దెనెక్కించడం కోసం మాత్రమే ఉపయోగపడిందని, ఇక ముందు జరిగే ఉద్యమాలు,రాజకీయాలు అందుకు భిన్నంగా ఉండాలని వారన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం సాధికారత కల్పించే పాలన అవసరమని, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా సమగ్ర అభివృద్ధి పారదర్శక పాలనే లక్ష్యంగా సైద్ధాంతిక విలువలతో కూడిన ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అవసరమని, దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకొనసాగుతున్నప్పటికీ, అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చిన తరువాత అమలులో కనిపించడంలేదని, దేశ స్వాతంత్రం మొదలుకొని తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు ప్రజల భావోద్వేగాలతో రాజకీయాలు చేస్తూ అధికారం చేపడుతున్న పాలకులు ప్రజాస్వామిక పాలనను విస్మరించి దోపిడి పాలనతో ప్రజల మధ్య మరింత అసమానతలను సృష్టిస్తున్నారని అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో అసమానతలు కొనసాగడంతో వెనుకబడ్డ అన్ని వర్గాల యువత, రైతులు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, సంక్షేమ పథకాలు అవసరమైనప్పటికీ, శాశ్వత అభివృద్ధి, సమాన అవకాశాలు, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యంతో కూడిన రాజకీయ వ్యవస్థ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయాలను అధికార సాధనంగా కాకుండా ప్రజాసేవకు వేదికగా మార్చే అవసరం ఏర్పడిందని, నైతిక విలువలు, సామాజిక న్యాయం, పారదర్శకత, జవాబుదారీ తనం సమగ్ర అభివృద్ధిని కేంద్రబిందువుగా చేసుకుని ప్రత్యామ్నాయ రాజకీయ ఆలోచనలపై మేధావులు, సామాజిక పరివర్తకులు, యువత, ప్రజా, కుల సంఘాల ప్రతినిధులు విస్తృత చర్చ జరపవలసిన అవసరం ఉందని అన్నారు. ప్రజలే కేంద్రంగా ప్రజల అవసరాలే అజెండాగా సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధే లక్ష్యంగా ఉండే రాజకీయ సంస్కృతి ఏర్పడినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని, అందుకోసం అన్ని వర్గాల సామాజిక శక్తులు కలిసికట్టుగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ సర్వజన డెమొక్రటిక్ ఫోరం ఆశిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావుపూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు కేడల ప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక నాయకులు ముగుసాల దేవేందర్ రెడ్డి, మీర్జా అహ్మద్ బేగ్, కె రామ్ కుమార్, సేవాలాల్ సేన నాయకులు మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని నూతన ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసిన భారతీయ జనతా పార్టీ నాయకులు....



చింతకాని ఎస్సై ని జి.నరేష్ ను కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మండల బీజేపీ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్సై ని శాలువాలతో సన్మానించి, పుష్ప గుచ్చం అందచేసి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి మండలం ప్రధాన కార్యదర్శులు ఇమ్మడి సత్యనారాయణ గోదా మంగయ్య సీనియర్ నాయకులు అనగాని రామారావు కోరిపల్లి శీను కొండ వెంకన్న వలను కొండ నరసింహారావు వేముల ఎల్లయ్య బుర్ర శ్రీనివాస్ రావు బక్క సత్యమూర్తి బీజేవైఎం నాయకులు సత్తెనపల్లి గోపి ముంతా సిద్ధార్థ చింతాల నరేష్ చిర్రా నాగరాజ్ చింతల తాతారావు చింతల కృష్ణ మండల నాయకులు పాల్గొన్నారు..

## బండి వెంకటేశ్వర్లుకు చింతకాని మండల మీడియా సభ్యులు ఘన నివాళులు....

చింతకాని మండలం తిర్లాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు బండి రామారావు తండ్రి, దివంగత బండి వెంకటేశ్వర్లు దశదిన ఖర్మ కార్యక్రమం శనివారం గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన చింతకాని మీడియా సభ్యులు అంబటి శాంతయ్య,శెట్టి సురేష్ , గడ్డం విజయ్, వేర్పుల కోటేశ్వరరావు, సందీప్ రెడ్డి,తిర్లాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తదితరులు బండి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, బండి వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గ్రామ అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ పలువురు నివాళులు అర్పించారు.

## 2 బీహెచ్ కె పెండింగ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అదనపు కలెక్టర్ భాస్కరరావు

సింగన్నగూడెం 2 బీహెచ్ కే పెండింగ్ పనులను పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు శనివారం భువనగిరి మండలంలోని సింగన్నగూడెం 2 బీహెచ్ కే కాలనీలో కొనసాగుతున్న పెండింగ్ పనులను భువనగిరి ఎమ్మెల్యే , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీలో చేపట్టాల్సిన మౌలిక వసతుల పనులు, తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాలు, అంతర్గత రహదారులు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.పెండింగ్‌లో ఉన్న

## నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిజిపి కి వినతి పత్రం ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

న్యాయవాది కరుణాసాగర్

ఖమ్మం జిల్లాలో 12 ఏళ్ల మైనర్ బాలిక పేద రజక బిడ్డను మహమ్మద్ గౌస్ అనే వ్యక్తి బాలిక ఒంటరిగా ఉండడం చూసి లైంగిక దాడికి పాల్పడ్డాడు ఆపై తన తప్పు ఎక్కడ బయట పడుతుందో అని అపార్ట్మెంట్ మూడవ అంతస్తు నుండి కిందికి తోసెయ్యడంతో బాలిక తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.ఈ విషయమై నిందితుడికి ఉరి శిక్ష పడేలా చేయాలని అదేవిధంగా కుటుంబనికి నష్ట పరిహారం అందచేయాలని ఈరోజు రాష్ట్ర డిజిపి సి వి ఆనంద్ ని కలిసి వినతి పత్రం ద్వారా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో,,ఎమ్మెల్యే రాకేష్ రెడ్డీ,,, తెలంగాణ రాష్ట్ర బీజేపీ సెక్రటరీ బండారు విజయలక్ష్మి మరియు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రముఖ న్యాయవాది కరుణాసాగర్ పాల్గొన్నారు.

## లండన్ భారత హై కమీషన్ లో "తెలంగాణ డే" వేడుకలు

– తెలంగాణ కు ప్రాతినిధ్యం వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యూకే (టాక్)

లండన్ : లండన్ లోని భారత హైకమిషన్ ఆధ్వర్యంలో "తెలంగాణ డే" వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్ని సెంట్రల్ లండన్ లోని భారత హైకమిషన్ కార్యాలయంలో నిర్వహించారు, ఇందులో యూకేలోని వివిధ ప్రవాస సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యూకే (టాక్ ) సంస్థ తెలంగాణ కు ప్రాతినిధ్యం వహించి, ఎంతో చురుగ్గా పాల్గొనడమే కాకుండా తెలంగాణ సంస్కృతి ప్రతిభింబించేలా ప్రత్యేక నృత్య ప్రదర్శన మరియు హాజరైన అతిధులకు టాక్ ఆధ్వర్యం లో హైదరాబాద్ బిర్యానీ ని రుచి చూపించారు.కార్యక్రమంలో ముందుగా లండన్ లోని భారత హైకమీష్నర్ శ్రీ పెరియసామి కుమారన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు, ప్రవాసులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపి, ప్రవాసుల్లో ఐక్యత మరియు విదేశీ గడ్డ పై భారత సంస్కృతిని ప్రచారం చెయ్యడానికి వివిధ రాష్ట్రాల ఆవిర్భావ వేడుకల్ని భారత హైకమిషన్ అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా టాక్ చిన్నారులు తెలంగాణ జానపద మరియు సాంస్కృతిక గీతాలకు అద్భుతమైన నృత్య ప్రదర్శనలు చేసి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే బతుకమ్మ ప్రదర్శన ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది.భారత హైకమీష్నర్ పెరియసామి కుమారన్ టాక్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందిస్తూ ...టాక్ సంస్థ ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొనడమే కాకుండా అటు సాంస్కృతిక కార్యక్రమాలల్లో మరియు అతిధులకు బిర్యానీ తో అసలైన తెలంగాణ సంప్రదాయాన్ని చూపించారని తెలిపారు.టాక్ అధ్యక్షుడు రత్నాకర్ కడుదుల మాట్లాడుతూ లండన్ లోని భారత హైకమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న "తెలంగాణ డే" వేడుకల్లో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందని, నాడు టాక్ వ్యవస్థాపకుడు , తెలంగాణ ఉద్యమ నాయకుడు అనిల్ కూర్మాచలం నాయకత్వంలో ఇదే భారత హైకమిషన్ ముందు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఆకాంక్షిస్తూ కెసిఆర్ గారి పిలుపు మేరకు ఎన్నో నిరసన కార్యక్రమాలు చేశామని, మరి నేడు అదే భారత హైకమిషన్ కార్యాలయంలో అధికారికంగా తెలంగాణకు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందని తెలిపారు.ఈ వేడుకల్లో భాగస్వామ్యం చేసిన భారత హైకమిషన్ కార్యాలయానికి అధికారులకు,

## వర్షాల నేపథ్యంలో మల్కం చెరువు ప్రాంతంలో ఉన్నతాధికారుల పర్యటన

-మాన్సూన్ సన్నద్ధతపై సమీక్ష.. నీటి నిల్వల నివారణకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం



సైబరాబాద్, జూన్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాష్ట్రంలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో మాన్సూన్ సన్నద్ధత చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, డీజీపీ సి.వి.ఆనంద్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ కలిసి మల్కం చెరువు పరిసర ప్రాంతాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించారు. వర్షాల కారణంగా నీటి నిల్వలకు గురయ్యే ప్రాంతాలు, వర్షపు నీటి పారుదల వ్యవస్థలు, సున్నిత ప్రాంతాలలో చేపట్టిన నివారణ చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు చెరువు పరిసర ప్రాంతాలలో నీటి ప్రవాహం పరిస్థితి, డ్రైనేజీ వ్యవస్థ పనితీరు, వర్షపు నీరు నిల్వ కాకుండా చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. భారీ వర్షాలు కురిసే పరిస్థితులలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రహదారులపై నీటి నిల్వలు ఏర్పడకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, ఇంజినీరింగ్ విభాగం, మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు, అర్బన్ బయోడైవర్సిటీ విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు. వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ వర్షాల ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, తక్షణ చర్యలు అవసరమైన ప్రదేశాలను గుర్తించాయి. కమిషనర్ మాన్సూన్ స్పందన వ్యవస్థ పనితీరును సమీక్షిస్తూ, నగర పరిధిలోని ప్రధాన నీటి నిల్వల ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా నీటి నిల్వలు ఏర్పడిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు, ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి సైబరాబాద్ వ్యాప్తంగా నీటి నిల్వలకు గురయ్యే ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వర్షపు నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సవరణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మాన్సూన్ కాలంలో తలెత్తే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు మరియు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ నగర సన్నద్ధతను మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

## పూసల కులానికి 'డీఎన్‌టీ' హోదా చారిత్రాత్మక విజయం

## -- హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన పూసల సంఘం నాయకులు

–సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రమణారావు చిత్రపటాలకు పాలాభిషేకం



పెద్దపల్లి, జూన్ 13: (లోకల్ గైడ్ )తెలంగాణ రాష్ట్రంలోని సంచార జాతుల సంక్షేమ చరిత్రలో ఒక నూతన అధ్యాయం ఆవిష్కృతమైంది. దశాబ్దాలుగా సామాజిక గుర్తింపు కోసం ఎదురుచూస్తున్న పూసల కులాన్ని 'డీనోటిఫైడ్ నోమాడిక్ ట్రైబ్స్' (డీఎన్టీ) జాబితాలో చేరుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, పెద్దపల్లి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద పూసల సంఘం నాయకులు సంబరాలు జరుపుకున్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూసల సంఘం రాష్ట్ర నాయకులు గుడ్ల సమ్మయ్య మాట్లాడుతూ, "సుమారు 150 ఏళ్లుగా సరైన సామాజిక గుర్తింపు లేక, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న సంచార జాతులకు ఈ నిర్ణయం ఒక గొప్ప ఊరటనిస్తుంది. ఇది మా హక్కుల సాధనలో చారిత్రాత్మక ఘట్టం" అని అభివర్ణించారు. 30 జనవరి 2026న బీసీ కమిషన్ సమగ్ర అధ్యయనం చేపట్టి, పూసల కులంతో సహా మొత్తం 51 కులాలను డీఎన్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి సిఫారసు చేసిందన్నారు. దీనితో మే 4న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదం తెలిపగా, తాజాగా అధికారిక గెజెట్ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల ఇకపై సామాజిక, విద్యా, ఆర్థిక రంగాల్లో సంచార జాతులు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని నాయకులు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ఇకపై మరింత సమర్థవంతంగా తమ వర్గాలకు అందుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూసల సంఘం రాష్ట్ర నాయకులు గుడ్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు పొదిల కుమారస్వామి, ఉపాధ్యక్షుడు పట్టెం నరసయ్య, ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి ప్రశాంత్, కోశాధికారి జగన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చేని కేశవులు, పట్టణ సంఘం అధ్యక్షుడు నాగిశెట్టి శ్రీనివాస్, కోనేటి శ్రీనివాస్, గుడ్ల దుర్గేశం, నాగిశెట్టి నాగేష్, గుడ్ల శ్రీనివాస్, ముద్రకోల తిరుపతి, ముద్రకోల రమేష్, చేని సాయి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ట్రామా కేసుల్లో గోల్డెన్ అవర్ కీలకం...

## -- మెడికవర్ వైద్యులు రాజీవ్‌రెడ్డి, వేణుగోపాల్




పెద్దపల్లి , జూన్ 13: (లోకల్ గైడ్ )ట్రామా కేసుల్లో 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకమని, రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని మెడికవర్ ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. శనివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, ముఖ్యంగా యువత అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం అత్యంత అవసరమని చెప్పారు. ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంటను వైద్య రంగంలో 'గోల్డెన్ అవర్'గా పరిగణిస్తారని, ఈ సమయంలో సరైన చికిత్స అందితే మెదడు, వెన్నెముక, అంతర్గత అవయవాలకు జరిగిన నష్టాన్ని తగ్గించవచ్చన్నారు. రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలు, వెన్నెముక దెబ్బతినడం, ఎముకలు విరగడం, అంతర్గత రక్తస్రావం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయని తెలిపారు. ప్రమాద స్థలంలో గుమిగూడే ప్రజలు వీడియోలు తీయడం కంటే బాధితుడిని రక్షించే దిశగా ముందుకు రావాలని కోరారు. ప్రమాదం తర్వాత కొంతమంది బాధితులు బయటకు బాగానే కనిపించినా లోపల మెదడు రక్తస్రావం వంటి తీవ్రమైన సమస్యలు ఉండే అవకాశం ఉందన్నారు. తలకు బలమైన దెబ్బ తగిలినప్పుడు తలనొప్పి, వాంతులు, మూర్ఛ, స్పృహలో మార్పులు కనిపిస్తే వెంటనే న్యూరో వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక చికిత్సపై ప్రజలకు అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాద బాధితులకు సహాయం చేసే వారిపై చట్టపరమైన ఇబ్బందులు ఉండవని, ప్రభుత్వం 'గుడ్ సమారిటన్' నిబంధనల ద్వారా రక్షణ కల్పిస్తోందని తెలిపారు. అందువల్ల ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి బాధితులను ఆసుపత్రికి చేర్చాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చని వైద్యులు పేర్కొన్నారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో మార్కెటింగ హెడ్ కోట కర్ణాకర్,బోంగోని హరీష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా 2047 వరకు నరేంద్ర మోదీదే దేశ అభివృద్ధి పాలన.

---- మాజీ శాసనసభ్యులు యెండల లక్ష్మీనారాయణ.




వనపర్తి లోకల్ గైడ్ జూన్ 13:(అంబటిస్వామి ప్రతినిధి ).వికసిత్ భారత్ లక్ష్యంగా 2047 వరకు దేశ సంక్షేమ, అభివృద్ధి పాలనలో నరేంద్ర మోదీయే కీలక భూమిక పోషిస్తారని మాజీ శాసన సభ్యులు యెండల లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం వనపర్తి బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర నరేంద్ర మోడీ 12 ఏళ్ల విశ్వాసం, అభివృద్ధి ,సంక్షేమ పాలనపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ముంబై, అజ్మీర్ రైల్లో, వారణాసి అయోధ్యలో, ఢిల్లీ పేలుళ్లు , హైదరాబాదు నగరంలో గోకుల్ చాట్, టాస్క్ ఫోర్స్ కార్యాలయం సాయిబాబా మందిర్ ల్లో పేలుళ్లు సర్వసాధారణమైన . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 ఏళ్ల హయాంలో ఒక్క ఘటన లేదని దేశ సార్వభౌమాధికారానికి ఆర్టికల్ 370 ఒక ప్రశ్నలా ఉండేదని దాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం కేంద్ర ప్రభుత్వ చొరవ, సుప్రీంకోర్టు సహకారంతో శాంతియుతంగా సాకార మైంద న్నారు. మన రాష్ట్రంలో 2500 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం దోర్నకల్ టు గద్వాల వయా వనపర్తి 290 కి.మీదారుల నిర్మాణం ప్రారంభం కాబోతుందని , మహారాష్ట్ర నుండి నిజాంబాద్ మేడ్చల్ మీదుగా డోన్ వరకు రూ: 4686 కోట్ల నిధులతో 417 కిలోమీటర్లు డబ్లింగ్ పనులు 50 శాతం పూర్తయ్యాయని, హైదరాబాద్ నుంచి విజయవాడకు, హైదరాబాద్ నుంచి బల్లర్షకు త్రిబుల్ లేన్ వేయడం జరుగుతుందన్నారు . ఎన్ హెచ్ 44 బెంగళూరు వరకు ఆరు లేన్ పనులు, గతంలో 150 కిలోమీటర్ల ప్రయాణానికి 7 గంటల సమయం నేడు మూడు గంటలలోనే చేరుకుంటున్నామన్నారు . పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ప్రపంచంలో అనేక దేశాలు 100 నుంచి 200 శాతం పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచారని, భారత్ లో మాత్రం కేవలం నామమాత్రంగా పెంచడం జరిగింద న్నారు. ఆరోగ్య రంగంలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ద్వారా వనపర్తి జిల్లాలో ఒక్కొక్క భవనం 20 లక్షలతో 53 హెల్త్ సెంటర్ల నిర్మాణం జిల్లా కేంద్రానికి ఒక మెడికల్ కళాశాల ఏర్పాటుచేశారు రాష్ట్రంలో బీబీనగర్ ఎయిమ్స్ గిరిజన యూనివర్సిటీ, కేంద్రీయ విద్యాలయాలు కాంగ్రెస్ హయాంలో ఎంపీలు సిఫారసుతో గ్యాస్ సిలిండర్లుఅందిస్తే వాజ్ పే యి హయాంలో దీప పథకం ద్వారా 3.5 కోట్ల కనెక్షన్లు, 2014 ఉజ్వల యోజనలో 11 కోట్ల ఉచిత సిలిండర్లు పంపిణీ చేసి మహిళలను ఆరోగ్యవంతులుగా చేర్చామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలి రూ:155 –నుండి 307 వరకు, వరి ధాన్యానికి కామన్ గ్రేడ్ రూ:1310 , ఏ గ్రేడ్ కు 1340నుండి నేడు 2441 వరకు, కామన్ గ్రేడ్, 2461/- ఏ గ్రేడ్, మొక్కలకు 1310/- నుండి 2410/- రూలు పెసర్లు 4500/-8700 సోయాబీన్ 2500/- జొన్నలు 1500/- నుండి 3699/- 4070/- వరకు 4300/-ఉన్న మినుములు 7500 నుండి 8000 పెంచుతూ స్వామి నాథన్ కమిషన్ సిఫార్సుమెరకు పెట్టుబడి 100 రూపాయలు ఉంటే 150 రూపాయలకు మద్దతు ధర కల్పించాలన్న నిర్ణయాన్ని నరేంద్ర చేశారన్నారు.దేశంలో 25 కోట్ల మంది ప్రజలను పేదరిక నుండి బయటికి తీసుకొచ్చారని ప్రపంచ అగ్రగామి ఆర్థిక సంస్థలు నిర్ధారించారని 2047 లక్ష్యంతో ప్రపంచంలోనే భారతదేశాన్ని నెంబర్ వన్ స్థానానికి చేర్చాలని నరేంద్ర మోడీ లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి కేతూరి బుడ్డన్న కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి అనుజ్ఞా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ వారణాసి కల్పన జిల్లా కోశాధికారి బందారు కుమారస్వామి జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు కవిత కిసాన్ మోర్చా అధ్యక్షులు అరవింద్ రెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ద్వారాపోగు సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి...

క్రైమ్ వాహనాలు, ప్రాపర్టీ విషయంలో జాగ్రత్త వహించాలి:

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



రామగుండంలిజూన్ 13-(లోకల్ గైడ్ )పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,క్రైమ్ వాహనాలు మరియు ప్రాపర్టీ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు.శనివారం మంచిర్యాల జోన్ పరిధిలోని దండేపల్లి పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. స్టేషన్‌కు చేరుకున్న అనంతరం పరిసరాలను పరిశీలించిన ఆయన, రిసెప్షన్,ఐటీ విభాగం, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సమీక్షించారు.అలాగే ఎస్ఐ రాజవర్ధన్‌ను స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు,ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది సమస్యలను కూడా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.5ఎస్ విధానాన్ని అమలు చేస్తూ,పోలీస్ స్టేషన్‌ను వర్టికల్ వారీగా విభజించి సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు.క్రైమ్ వాహనాలు,కేసు ప్రాపర్టీ విషయంలో అప్రమత్తంగా ఉండాలని,పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, ఎలాంటి పెండింగ్‌లు ఉంచకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి, వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు

## 3,4 జోన్ల అధికారులు సిబ్బందికి గ్రీవెన్స్ నిర్వహించిన వరంగల్ సిపి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):3,4 జోన్ల పరిధిలో విధులు నిర్వహించే పోలీసు అధికారులు సిబ్బందికి సంబంధించిన శాఖ పరమైన సమస్యలపై ఇంచార్జ్ డిఐజి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, వరంగల్ రేంజ్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పదోన్నతులు, బదిలీలు, శాఖపరమైన క్రమశిక్షణ చర్యలకు సంబంధించి సిబ్బంది అధికారులు అందజేసిన దరఖాస్తులను వరంగల్ పోలీస్ కమిషన్ పరిశీలించారు.

## మర్కుక్‌లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 13:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభానికి సంబంధించి మర్కుక్ మండల కేంద్రంలోని పోలీస్ గృహ సముదాయాలలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి శనివారం క్షేత్రస్థాయిలో



పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మంజూరు చేసిందన్నారు. గజ్వేల్ నియోజకవర్గానికి సంబంధించి మర్కుక్ మండల కేంద్రంలోని పోలీస్ గృహ సముదాయంలో తాత్కాలికంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోందని, తరగతి గదులు, కార్యాలయ గదులు తదితర ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.పాఠశాలలో ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, వంటగది, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో పూర్తి చేయాలని ఈడబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఈవో వరగంటి శాస్త్రి, ఈడబ్ల్యూఐడిసి ఈఈ శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ఇంట్లో ముగ్గురికి ప్రభుత్వ ఉద్యోగాలు... -అయినా రేషన్ కార్డు జారీ...




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 13 (లోకల్ గైడ్) ఒకే ఇంట్లో ముగ్గురికి ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నప్పటికీ అర్హతల పరిశీలనలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనర్హుల కుటుంబాలకు కూడా రేషన్ కార్డులు జారీ అవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా ఒకే కుటుంబంలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నప్పటికీ వారికి రేషన్ కార్డు జారీ అయిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.జోగులాంబ గద్వాల జిల్లాలో ఒకే కుటుంబంలో ఒకరు విద్యుత్ శాఖలో, మరొకరు వ్యవసాయ శాఖలో, ఇంకొకరు అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తు ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరమైన ఆదాయం పొందుతున్నప్పటికీ, ఆ కుటుంబం పేరుపై మల్దకల్ మండల కేంద్రంలో (369230128157) నంబర్ పై రేషన్ కార్డు కొనసాగుతున్నట్లు సమాచారం.నిజమైన పేదవారికీ మరియు అర్హుల కుటుంబాలకు అందాల్సిన సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఇలాంటి ఘటనల వల్ల దూరమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డు జారీ సమయంలో ఆదాయం, ఉద్యోగ వివరాలు, కుటుంబ ఆర్థిక పరిస్థితులను పూర్తిగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి, పూర్తి స్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. అర్హతలు లేకుండా రేషన్ కార్డులు పొందినట్లు తేలితే, సంబంధిత కార్డులను రద్దు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోండి: బీఎస్పీ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జూన్13:జిల్లాలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు డిమాండ్ చేశారు.శనివారం సిద్దిపేట నియోజకవర్గ కమిటీ సమావేశం నిర్వహించగా, రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అనేక కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు ఎల్కేజీ, యూకేజీ విద్యార్థుల నుంచి సైతం అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు.పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా విద్యను వ్యాపారంగా మార్చడంతో మధ్యతరగతి, పేద కుటుంబాల తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఫీజుల నియంత్రణపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, విద్యను అందరికీ అందుబాటులో ఉంచేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీఎస్పీ సిద్దిపేట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఎలక్షన్స్ లు

**ఖమ్మం :లోకల్ గైడ్ : ఎలక్షన్స్ లో పాల్గొనేవారు వారి యొక్క అర్హతలతో కూడిన ఖమ్మం జిల్లా రిజిస్టర్ సొసైటీ రిజిస్ట్రేషన్ లతో మీ యొక్క ఆథరైజ్డ్ కు సంబంధించిన మండల హ్యాండ్ బాల్ అసోసియేషన్ రిజిస్టర్ చేసుకోబడిన ప్రెసిడెంట్, కార్యదర్శి వారు అర్హులు ఖమ్మం జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అడాక్ కమిటీ వారి సంజాయిసి పొంది తెలియజేయునది 2026-2030 గాను ఖమ్మం జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఎలక్షన్స్ నిర్వహించుటకు తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ వారు ఉత్తర్వులు జారీ చేసినారు . కావున ఈ ఎలక్షన్స్ లో పాల్గొనేవారు వారి యొక్క అర్హతలతో కూడిన ఖమ్మం జిల్లా రిజిస్టర్ సొసైటీ రిజిస్ట్రేషన్ లతో మీ యొక్క ఆథరైజ్డ్ కు సంబంధించిన మండల హ్యాండ్ బాల్ అసోసియేషన్ రిజిస్టర్ చేసుకోబడిన ప్రెసిడెంట్ మరియు కార్యదర్శి వారు అర్హులు . మీ దగ్గర ఉన్నటువంటి ఆధారాలతో ఎలక్షన్ ఆఫీసర్ అయినటువంటి గుడిమళ్ళ బాల సైదులు అడ్వకేట్ అడ్రస్ ఇంటి నెంబర్ 5-1- 118 రోడ్ నెంబర్ 13 , ఖమ్మం జిల్లా కోర్టు ఎదురుగ, కవిరాజ్ నగర్ నందు 16-6-2026 లోపు సంప్రదించగలరు అని ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అడెక్ కమిటీ చైర్మన్ కే.క్రిస్టోఫర్ బాబు జనరల్ సెక్రెటరీ ఒక ప్రకటనలో తెలిపారు .**

## వెంకటకృష్ణాపురంలో పోలీసుల అవగాహన సదస్సు



ఏలూరు జిల్లా ,ద్వారకాతిరుమల ,జూన్ 13 ఏలూరు జిల్లా : ద్వారకాతిరుమల మండలం : వెంకటకృష్ణపురం వెంకటకృష్ణపురంలో పోలీసుల అవగాహన సదస్సుసైబర్ మోసాలు, పోక్సో చట్టం, బాల్య వివాహాలు, గంజాయి నివారణపై అవగాహనఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిశోర్, ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు.. వెంకటకృష్ణపురం గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.భీమడోలు ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ద్వారకాతిరుమల ఎస్ఐ సుధీర్ పాల్గొని గ్రామస్థులకు సైబర్ నేరాల నివారణపై సూచనలు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు.అదేవిధంగా బాలలపై లైంగిక వేధింపుల నివారణకు సంబంధించిన పోక్సో చట్టం, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన చర్యల గురించి వివరించారు. గంజాయి సేవించడం, రవాణా చేయడం, విక్రయించడం నేరమని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.

### రోడ్డు భద్రతపై మాట్లాడుతూ :

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లు వాహనాలు నడపకూడదని తెలిపారు. గ్రామంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

అనంతపురం కలెక్టర్ కీలక ఆదేశాలు

అనంతపురం, జూన్ 11: జిల్లాలోని అక్రెడిటెడ్ జర్నలిస్టుల కుటుంబాలకు ఊరట కలిగించేలా అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, ఐఏఎస్ కీలక ఆదేశాలు జారీ చేశారు.గుర్తింపు పొందిన ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న అక్రెడిటెడ్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని పాఠశాల యాజమాన్యాలకు సూచించారు.ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అనంతపురం జిల్లా కన్వీనర్ సమర్పించిన వినతిపత్రాన్ని పరిశీలించిన అనంతరం కలెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా రాయితీలు అందించే సంప్రదాయం కొనసాగుతున్న నేపథ్యంలో, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు మరియు జర్నలిస్టుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ అంశాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.ప్రత్యేకించి పేదరిక రేఖకు దిగువన ఉన్న అక్రెడిటెడ్ జర్నలిస్టుల పిల్లలకు 2026--27 విద్యా సంవత్సరానికి ఫీజు రాయితీ అందించే విషయాన్ని పాఠశాల యాజమాన్యాలు సానుకూలంగా పరిగణించాలని సూచించారు.జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే క్రమంలో అనేక ఆర్థిక, సామాజిక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని,వారి పిల్లల విద్యకు సహకరించడం సమాజ బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు.అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు (డీఈఓలు)మండల విద్యాశాఖాధికారులు (ఎంఈఓలు)ఈ ప్రక్రియను పర్యవేక్షించి అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ నిర్ణయాన్ని జర్నలిస్టు సంఘాల నాయకులు స్వాగతిస్తూ, విద్యా భారం తగ్గించడంలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయం జిల్లాలోని జర్నలిస్టు కుటుంబాలకు గణనీయమైన ఊరటను కలిగించనుందని పేర్కొన్నారు.

## రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్యపై ప్రజలకు తెలియజేసి ప్రవేశాలు మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ కె .వెట్రి సెల్వి



ఏలూరు జిల్లా ,ఏలూరు ,జూన్ 13 ఏలూరు, జూన్, రూపాయి ఖర్చులేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యపై ప్రజలకు తెలియజేసి ప్రవేశాలు మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా స్థానిక



23వ డివిజన్ లోని నగరపాలక సంస్థ ప్రైమరీ స్కూల్ ను శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల నుండి నగరపాలక సంస్థ ప్రైమరీ స్కూల్ లో ప్రవేశం పొందిన 8 మంది విద్యార్థులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించి, పుస్తకాలు, విద్యా కిట్లను కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని పెంచేందుకు ఖాళీగా ఉపాధ్యాయుల పోస్టులను ఇటీవల డీఎస్సీ ద్వారా భర్తీ చేశారన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందించడంతోపాటు, పాఠ్య, నోట్ పుస్తకాలూ, బ్యాగ్ , షూ, యూనిఫామ్ లు ఉచితంగా విద్యార్థులకు అందిస్తున్నారని, మధ్యాహ్న భోజన పథకం ద్వారా సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందిస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు ప్రవేశాలు జరగడం మంచి శుభపరిణామమన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ప్రజలకు ముఖ్యంగా పేద కుటుంబాల వారికి తెలియజేసి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు మరింత పెరిగేలా విద్యా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలకు ఎటువంటి కొరతా లేకుండా చూడాలన్నారు. రక్షిత త్రాగునీరు ఉండేలా చూడాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రోత్సహించాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి విద్యాశాఖాధికారులు ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పీడీ శారద, ఏలూరు తహసీల్దార్ గాయత్రీదేవి, పురపాలక శాఖ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సౌకర్యాలను కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు;.

## పార్టీ కుటుంబ సభ్యుడు మృతి... నివాళులు అర్పించిన ఉమామహేశ్వర నాయుడు...

కళ్యాణదుర్గం జూన్ 13 అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం





ఆపిలేపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు మండల వికలాంగుల విభాగం అధ్యక్షుడు బిఎల్ఎ తిమ్మరాజు తండ్రి పూజారి హనుమప్ప అనారోగ్య కారణాల వలన మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం దహన సంస్కార ఖర్చుల నిమిత్తం ఐదువేల (5000)అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి తలారి సత్తి, మండల కన్వీనర్ హనుమంతరాయుడు, ఐటీ విభాగం అధ్యక్షుడు మత్రిస్వామి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచ్ అతవుల్లా, అంగడి రామకృష్ణ, వడ్డే గంగాధర,హనుమంతరాయుడు, తాండా తిమ్మయ్య, మూర్తి, కొల్లప్ప,వడ్డే శ్రీనివాసులు, చంద్ర, వన్నూరస్వామి, వడ్డే రామాంజనేయులు,ధనుంజయ, కోళ్ల తిమ్మప్ప, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ హాస్పిటల్ డాక్టర్స్ రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 200 మందికి పైగా రోబోటిక్ శస్త్రచికిత్సల ప్రత్యక్ష ప్రదర్శనలు యూరాలజిస్టుల నమోదు

యూరో- ఆంకాలజీ సింప్లిఫైడ్--2026




విజయవాడ జూన్ 13(విజయవాడ ప్రశాంత్ హాస్పిటల్ రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 200 మందికి పైగా యూరాలజిస్టుల నమోదు యూరో-ఆంకాలజీ సింప్లిఫైడ్ -- 2026 పేరుతో ప్రత్యేక సదస్సు. రోబోటిక్ శస్త్రచికిత్సల ప్రత్యక్ష ప్రదర్శనలు ప్రోస్టేట్, కిడ్నీ, మూత్రాశయ క్యాన్సర్లపై ప్రత్యేక చర్చలు. సోగస్-ఏపీ ఆధ్వర్యంలో తొలి మిడ్‌టర్మ్ కాన్ఫరెన్స్. మూత్రపిండాలు, ప్రోస్టేట్, మూత్రాశయ క్యాన్సర్ల చికిత్సలో అత్యాధునిక వైద్య విధానాలు, రోబోటిక్ శస్త్రచికిత్సలు, శాస్త్రీయ ఆధారాలతో కూడిన వైద్య నిర్ణయాలు, శస్త్రచికిత్సా నైపుణ్యాలపై వైద్యులకు సమగ్ర అవగాహన కల్పించేందుకు ఈ నెల 14న నగరంలో రాష్ట్రస్థాయి వైద్య సదస్సు నిర్వహించనున్నట్లు సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ వెల్లడించింది.సొసైటీ ఆఫ్ జెనిటో యూరినరీ సర్జన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సోగస్-ఏపీ) ఆధ్వర్యంలో, విజయవాడ అసోసియేషన్ ఆఫ్ జెనిటో యూరినరీ సర్జన్స్ (వేగస్) సహకారంతో "యూరో-ఆంకాలజీ సింప్లిఫైడ్ --2026" పేరిట ఈ సదస్సు నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా యూరాలజీ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, యూరో-ఆంకాలజీ రంగంలో తాజా పరిణామాలను పంచుకునే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహించబడుతోంది.సోగస్-ఏపీ ఏర్పాటైన తరువాత నిర్వహిస్తున్న తొలి మిడ్‌టర్మ్ కాన్ఫరెన్స్ కావడం ఈ సదస్సుకు ప్రత్యేక ప్రాధాన్యతను తీసుకొచ్చింది. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 200 మందికి పైగా యూరాలజిస్టులు, శస్త్రచికిత్స నిపుణులు, యువ వైద్యులు, పీజీ విద్యార్థులు ఇప్పటికే నమోదు చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.లబ్బీపేటలోని ప్రశాంత్ హాస్పిటల్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో సదస్సు వివరాలను ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎ.వి. కృష్ణ కిషోర్, వేగస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, సైంటిఫిక్ కన్వీనర్ డాక్టర్ పి. శ్రీమన్నారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె. ప్రియతమ్, ఆర్గనైజింగ్ ట్రెజరర్ డాక్టర్ కె. ధీరజ్, పేట్రన్ డాక్టర్ కె. ప్రశాంత్ కుమార్ వెల్లడించారు. డాక్టర్ ఎ.వి. కృష్ణ కిషోర్ మాట్లాడుతూ విజయవాడ నగరం యూరాలజీ అకాడమిక్ కార్యక్రమాలకు ఎప్పటినుంచో ముఖ్య కేంద్రంగా నిలుస్తోంది.వేగస్ ఆధ్వర్యంలో అనేక రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి యూరాలజీ సదస్సులు విజయవంతంగా నిర్వహించాము. ఈ సదస్సు ఆ అకడమిక్ సంప్రదాయాన్ని మరింత ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు.లివేగస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, సైంటిఫిక్ కన్వీనర్ డాక్టర్ పి. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ యూరో-ఆంకాలజీ అనేది యూరాలజీలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రత్యేక విభాగమని తెలిపారు. ప్రోస్టేట్, కిడ్నీ, మూత్రాశయ క్యాన్సర్ల నిర్వహణలో ఆధునిక చికిత్సా విధానాలు, క్లిష్టమైన శస్త్రచికిత్సలు, వైద్య నిర్ణయాలపై వైద్యులకు ప్రయోగపూర్వక అవగాహన కల్పించే విధంగా సదస్సు రూపొందించబడిందన్నారు. కేసు ఆధారిత చర్చలు, నిపుణుల ఉపన్యాసాలు, ప్రత్యక్ష శస్త్రచికిత్సల ద్వారా వైద్యులకు ఉపయోగపడే శాస్త్రీయ కార్యక్రమాలను రూపొందించినట్లు చెప్పారు. లిఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె. ప్రియతమ్ మాట్లాడుతూ ఈ సదస్సులో కేసుల ఆధారిత చర్చలు, వైద్య నిపుణులతో ప్రత్యక్ష పరస్పర చర్చలు, క్లిష్ట కేసుల పరిష్కార మార్గాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యూరాలజీ విభాగంలో శిక్షణ పొందుతున్న యువ వైద్యులు, పీజీ విద్యార్థులకు ఈ సదస్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.లిఆర్గనైజింగ్ ట్రెజరర్ డాక్టర్ కె. ధీరజ్ మాట్లాడుతూ ప్రోస్టేట్, కిడ్నీ, మూత్రాశయ క్యాన్సర్ల చికిత్స కోసం పెద్ద నగరాల్లోని క్యాన్సర్ కేంద్రాలకు వెళ్లాల్సిందేనని చాలామంది రోగులు భావిస్తారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పలు కేంద్రాల్లో ప్రపంచ స్థాయి యూరో-ఆంకాలజీ సేవలు, రోబోటిక్ శస్త్రచికిత్సలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.సదస్సులో ప్రధానాంశంగా రోబోటిక్ రాడికల్ ప్రోస్టేటెక్టమీ, రోబోటిక్ పార్టియల్ నెఫ్రెక్టమీ శస్త్రచికిత్సలను ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యక్ష శస్త్రచికిత్సల ద్వారా వైద్యులకు అత్యాధునిక సాంకేతికతపై ప్రత్యక్ష అవగాహన లభిస్తుందని చెప్పారు. పేట్రన్ డాక్టర్ కె. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వైద్యరంగంలో జరుగుతున్న వేగవంతమైన సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా వైద్యులు నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉంది.ఇలాంటి శాస్త్రీయ సదస్సులు వైద్యుల జ్ఞానాన్ని, శస్త్రచికిత్సా నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా యూరాలజిస్టులు, శస్త్రచికిత్స నిపుణులు, పీజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యూరో- ఆంకాలజీ రంగంలో తాజా వైద్య విధానాలు, సాంకేతిక పరిణామాలపై చర్చించేందుకు ఈ సదస్సు ఒక ముఖ్య వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రోస్టేట్, కిడ్నీ, మూత్రాశయ క్యాన్సర్లను ముందస్తుగా గుర్తిస్తే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయి.మూత్రంలో రక్తం కనిపించడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే యూరాలజిస్టును సంప్రదించాలని నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.




## గుంతకల్లు పట్టణం లో కార్యక్రమం బిఎల్‌ఏ- 2 ల సమావేశం





కళ్యాణదుర్గం:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ , జిల్లా కమిటి,ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణం లో స్థానిక మహేంద్ర కళ్యాణమంటపం నందు అసెంబ్లీ ఇంచార్జ్ కొలిమి రామాంజనేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతితులుగా భారతీయ జనతా పార్టీ స్ ఐ ర్ జిల్లా కన్వీనర్ శ్రీ బంగారు మల్లారెడ్డి కో- కన్వీనర్ సజ్జల గంగధర్, హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ పరిధిలో శిబిఎల్ఏరి బీఎల్ఏ -2 లను నియమించుకొని ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఓటరు జాబితాల పరిశీలన చేపట్టాలని సూచించారు. ఓటరు జాబితాల్లో తప్పుగా నమోదైన వివరాలను సరిచేయడం, మరణించిన ఓటర్ల పేర్లను తొలగించడం, కొత్తగా అర్హత పొందిన ఓటర్ల పేర్లను నమోదు చేయించడం , అక్రమంగా ఉన్న ఓట్లను తొలగించడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అలాగే ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితాలు ఎంతో అవసరమని పేర్కొంటూ, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ టోలీ సభ్యులు కొలిమి షేకన్న, పురంధర్, రంగన్న, పట్టణ అధ్యక్షులు వాసం రవిబాబు, రూరల్ మండల అధ్యక్షులు అశోక్ నాయక్,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగం శెట్టి విశ్వనాథ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి,రాఘవేంద్ర ప్రసాద్, పద్మా, లావణ్య,బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు జిలకర విక్రమ్, జిల్లా కార్యదర్శి అఖిల్ నాయుడు, ఎం.రామాంజనేయులు,చంద్ర శేఖర్, దాసరి శ్రీనివాసులు, నారాయణరెడ్డి, వెంకటరమణ అన్ని మండలాల బిఎల్ఏ-2 లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో గోపాలపురం నియోజకవర్గం నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి జూన్ 13 ప్రజలకు మేలు చేయడంలో విఫలం అయ్యారని, వైకాపా ప్రభుత్వాన్ని జనం చిదరించుకునిగడిచిన రెండు సంవత్సరాల క్రితం, కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కడితే, వెన్నుపోటు అని, వైకాపా ధర్నాలు చేయటం సిగ్గుచేటని, ప్రజల చిత్కారానికి గురైన వారు, కూటమి ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలడం, వారికి సరైన పద్ధతి కాదని, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ జడ్పిటిసి ఏపూరి దాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు నిన్న నల్లజర్ల లో మాజీ హోం మంత్రి, వైకాపా నాయకులు ధర్నాలు చేయటం హేయమైన చర్యని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఈ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చేయని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధితో, మొదటి స్థానంలో నిలిచిన నాయకుడు గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు నియోజకవర్గ ప్రజలు సంపూర్ణ మద్దతు ఉందని, వైకాపా నాయకులు ఎన్ని, మాయమాటలు చెప్పిన ప్రజలు నమ్మరని, అభివృద్ధి మంత్రంగా ముందుకు సాగుతున్న మా కూటమి ప్రభుత్వానికి, తిరుగు లేదని రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ మాజీ జడ్పిటిసి ఏపూరి దాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు, వైకాపా మాయమాటలు జనం నమ్మే పరిస్థితి లేరని, ఆయన అన్నారు, ఇప్పటికైనా వైకాపానాయకులు బుద్ధి తెచ్చుకుని, మాట్లాడాలని ఆయన అన్నారు

## విద్య అమ్ముకునే వస్తువు కాదు... సమాజ నిర్మాణానికి పునాది. ప్రైవేట్ పాఠశాలలు లాభాల కోసం కాదు...



నెల్లిమర్ల నియోజకవర్గం జూన్ 13 విద్య అనేది ప్రతి చిన్నారి ప్రాథమిక హక్కు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే గొప్ప సాధనం. అలాంటి విద్యను కొంతమంది ప్రైవేట్ పాఠశాలలు సేవా దృక్పథంతో కాకుండా వ్యాపార దృక్పథంతో నిర్వహించడం ఆందోళన కలిగించే విషయం. నేడు చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి విద్య అందించాలని ఆశించి ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. అయితే ఆ ఆశలను ఆసరాగా చేసుకుని కొన్ని పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతున్నాయి.అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, డెవలప్‌మెంట్ ఫీజు, యాక్టివిటీ ఫీజు, పుస్తకాలు, యూనిఫాంలు, రవాణా తదితర పేర్లతో భారీ మొత్తాలను వసూలు చేయడం నేడు సాధారణంగా మారింది. కొన్నిచోట్ల ఫీజుల వివరాలను కూడా స్పష్టంగా వెల్లడించకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడి సంపాదించే తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.విద్యాసంస్థలు లాభార్జన కేంద్రాలుగా మారడం సమాజానికి శుభపరిణామం కాదు. పాఠశాలలు వ్యాపార ప్రయోజనాల కోసం కాకుండా విద్యార్థుల మేధస్సు, వ్యక్తిత్వ వికాసం మరియు సమాజ అభివృద్ధి కోసం పనిచేయాలి. విద్యను సేవగా భావించి నిర్వహించినప్పుడే విద్యా వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుంది.ప్రైవేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను పాఠశాల నోటీస్ బోర్డులో స్పష్టంగా ప్రదర్శించాలి. ఏ ఫీజు ఏ పేరుతో వసూలు చేస్తున్నారో తల్లిదండ్రులకు పూర్తి సమాచారం అందించాలి. ఫీజుల విషయంలో పారదర్శకత లేకపోవడం వల్లే అనేక సందేహాలు, వివాదాలు తలెత్తుతున్నాయి. అందువల్ల ప్రతి పాఠశాల ఫీజుల వివరాలను బహిరంగంగా ప్రకటించడం తప్పనిసరి చేయాలి.అలాగే ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల ఫీజుల వ్యవస్థపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వచ్చినప్పుడు వెంటనే విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలి. విద్యా రంగంలో నాణ్యత ఎంత ముఖ్యమో, తల్లిదండ్రులపై అనవసర ఆర్థిక భారం పడకుండా చూడడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. పిల్లల భవిష్యత్తు ప్రతి కుటుంబానికి ఒక కల. ఆ కలను లాభాల కోసం ఉపయోగించుకోవడం సమంజసం కాదు. ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. విద్యను వ్యాపారంగా మార్చే ధోరణికి అడ్డుకట్ట వేసి, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం మరియు విద్యాసంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.

## కొత్త పెన్షన్ లలో బీడీ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి పి.అరుణ్ కుమార్ టియుసిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డిమాండ్



ఆత్మకూరు మండల ప్రతినిధి/జూన్ 13)వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని మస్తీపూర్ గ్రామంలో బీడీ ఫ్యాక్టరీ దగ్గర బీడీ పనిపై ఆధారపడి జీవిస్తున్న బీడీ కార్మికులకు జీవన భృతి పెన్షన్ లు గత ప్రభుత్వం పూర్తిగా బీడీ చేసే వారందరికీ ఇవ్వకుండా కొంతమందికి మాత్రమే ఇచ్చి మిగతా వారికీ ఇప్పుడు అప్పుడు అంటు బీడీ కార్మికుల పెన్షన్ లాగిన్ లాక్ చేసి కాలం గడిపారు. తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ లు పెంచుతామని, కొత్త పెన్షన్ లు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాల 6నెలలు దాటింది ఇప్పుడు జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కొత్త పెన్షన్ లు బీడీ కార్మికులకు, వికలాంగులకు, విడో, వృద్దుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోమని అధికారులు ప్రకటన చేశారు. కానీ 13వ తేది వచ్చిన ఆన్లైన్ సైట్ ఓపెన్ చేయక పోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురివ్వుతున్నారు. కనుక అమరచింత మండలంలోని ప్రధానంగా బీడీ కూలీపై ఆధారపడి జీవించే గ్రామాలలో ఉన్న బీడీ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా బీడీ కార్మికులకు పెన్షన్ లు ఇచ్చేటట్లుగా జిల్లా మరియు మండల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. లేనిచో కార్మికులను, మిగతా వారిని అంతా ఏకం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్(టి యు సి ఐ)జిల్లా కార్యదర్శి సి.రాజు, కార్మికులు రత్నమ్మ, సి పద్మ, భాగ్యమ్మ, జయమ్మ, శైలజ, బుజ్జమ్మ, జనార్దనమ్మ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,పెన్షనర్లకు ఈ హెచ్ ఎస్ మరియు నూతన పిఆర్సి వెంటనే అమలు చేయాలి

టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్



కరీంనగర్ జిల్లా జూన్ 13 తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ యూనిట్ అధ్యక్షుడు భారత ప్రభాకర్ అధ్యక్షతన స్థానిక హుజురాబాద్ పట్టణంలోని టా ప్ర కార్యాలయంలో సమావేశము నిర్వహించ నైనది.ఇట్టి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పథకం సంబంధించి ఎలాంటి విధి విధానాలు లేకుండానే ముందస్తుగా మినహాయింపులు చేపట్టడం ఉద్యోగ పెన్షనర్లను మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. అదేవిధంగా డ్రాయింగ్ అండ్ డిస్పర్స్ మెంట్ అధికారులు చేయాల్సిన పనిని సంబంధిత ఎటువంటి ఉత్తర్వులు లేకుండానే సచివాలయంలో నీ ఫైనాన్స్ అధికారులు చేపట్టడం చట్టవిరుద్ధమని ఆవేదన వ్యక్తం చేసినారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ హెచ్ ఎస్ అమలుకై విధివిధానాలు జారీ చేసిన తర్వాతనే మినహాయింపులు కొనసాగించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. జేఏసీతో జరిగిన చర్చలలో నెలరోజుల లోపు పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు హామీ ఇచ్చినప్పటికీ,ఇప్పటివరకు నివేదిక తెప్పించుకో పోవడము ప్రభుత్వం యొక్క దవన నీతికి నిదర్శనమని పేర్కొన్నారు.వెంటనే నివేదికను తెప్పించుకొని నూతన పిఆర్సిని జూలై, 2023 నుండి కచ్చితంగా అమలు చేయాలని కోరినారు పెండింగ్ లో ఉన్నటువంటి డిఏ లను విడుదల చేస్తూ పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులు మరియు ఇతర పెండింగ్ బిల్లులన్నింటికీ నిధులను తక్షణమే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు ఇట్టి సమావేశంలో టా ప్ర హుజూరాబాద్ యూనిట్ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య ,కోశాధికారి మండల వీరస్వామి, కార్యవర్గ సభ్యులు బొంగోని వెంకటయ్య ,తాటిపాముల కనకయ్య, దొంత హరికిషన్, గూడూరి స్వామి రెడ్డి, గాజర్ల బుచ్చిరాజం, శబ్ద ప్రకాష్ ,నల్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అవుట్ సోర్సింగ్ కండక్టర్ ఉద్యోగాలంటూ తప్పుడు ప్రచారం

-- నిరుద్యోగులు మోసపోవద్దు....

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జూన్ 13భద్రాచలం డిపోలో ఉద్యోగాల భర్తీ పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని భద్రాచలం డిపో మేనేజర్ స్పష్టం చేశారు.ఆర్టీసీ భద్రాచలం డిపోలో అవుట్ సోర్సింగ్ కండక్టర్ ఉద్యోగాలు ఉన్నాయంటూ కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న ప్రచారాన్ని నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దని అధికారులు నిర్వాహకులు సూచించారు.ఉద్యోగాల నియామకాలు, వేతనాలు, ఖాళీల వివరాల పేరుతో కొంతమంది అసత్య సమాచారాన్ని వైరల్ చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి అధికారిక ప్రకటన లేకుండానే జరుగుతున్న ఈ ప్రచారాల వల్ల ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. కావున నిరుద్యోగ యువత నిజా నిజాల్ని నిర్ధారించుకొని ముందుకు వెళ్లాలని డిపో మేనేజర్ సూచించడమైనది.

## మన బడి -- మన బాధ్యత కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రతకు శ్రీకారం



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి మండల/ ప్రతినిధి బుగ్గ సుధీర్ కుమార్/జూన్ 13 )కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు చేపట్టిన "మన బడి -- మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా భీమదేవరపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణలు, తరగతి గదులను శుభ్రపరిచి పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను అందంగా, పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రీనివాస్ పేర్కొన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎక్కువ సంఖ్యలో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. "పిల్లలను బడిలో చేర్పిద్దాం -- ప్రభుత్వ విద్యను బలోపేతం చేద్దాం" అనే నినాదంతో కార్యక్రమం కొనసాగింది.గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసినట్లే, ఈ విద్యా సంవత్సరంలో కూడా 10వ తరగతి విద్యార్థులకు సైకిళ్లను అందజేయనున్నట్లు తెలిపారు.భీమదేవరపల్లి మండలంలోని వంగర, గట్లనర్సింగపూర్, కొత్తకొండ, రసూలపల్లి, భీమదేవరపల్లి, కొత్తపల్లి, మాణిక్యపూర్, రంగయ్యపల్లి తదితర గ్రామాల్లోని పాఠశాలలను పరిశుభ్రం చేయడం జరిగిందని, మిగిలిన గ్రామాల్లో కూడా రేపటి లోగ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయా గ్రమాల నాయకులు తెలిపారు."మన బడి -- మన బాధ్యత" అనే సామాజిక ఉద్యమాన్ని ప్రతి గ్రామంలో విజయవంతం చేద్దాం అని శ్రీరామోజు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ సంఘం 50వ ఆవిర్భావ సన్నాహక రాష్ట్ర సమావేశానికి హాజరు కావాలి.

రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య

అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీతఅంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్



భూపాలపల్లి నియోజకవర్గ (మొగుళ్ళపల్లి ) న్యూస్ 13:హైదరాబాద్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ అవిలయ్య గారి అధ్యక్షతన అంబేద్కర్ యువజన సంఘం 50వ ఆవిర్భావ సన్నాహక రాష్ట్ర సమావేశం హైదరాబాదులో జరిగే సమావేశానికి రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా కమిటీలు అలాగే మండల కమిటీలు హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. శనివారం రోజున మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాదులో సన్నహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు డా. జే బీ రాజు గారు విచ్చేయుచున్నారనీ తెలిపారు. ఈనెల 14 ఆదివారం హైదరాబాదులో హైదరాబాదులో బీసీ భవన్ కోటీలో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే సన్నాహక సమావేశానికి రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులతో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల తో పాటు సభ్యులు మేధావులు ఉద్యోగులు అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో తప్పకుండా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

## అశ్వారావుపేట 100 పడకల ఆసుపత్రి నిర్మాణం నత్త నడక - బీజేపీ నేత తంబళ్ల రవి ఆగ్రహం.



అశ్వరావుపేట ఆర్సి/ జూన్ 13:ఏజెన్సీ ప్రాంతం అశ్వారావుపేటలో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు నత్త నడక నడుస్తున్నాయని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు తంబళ్ల రవి ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రి పనులను తంబళ్ల రవి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అశ్వారావుపేటలో వైద్య సేవలు మెరుగుపడటం లేదన్నారు. సరైన వైద్య సదుపాయం అందక రోడ్డు ప్రమాద బాధితులు, గిరిజన ప్రాంత ప్రజలు దుర ప్రాంత ఆసుపత్రులకు వెళ్లేలోపే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మారు మూల గ్రామాల నుంచి వైద్యం కోసం వచ్చినా ఇక్కడ స్కానింగ్, ఎక్స్ రే వంటి కనీస పరీక్షలకు కూడా దూర ప్రాంతాలకు పరుగులు పెట్టాల్సి వస్తోందన్నారు.స్థానిక ఎమ్మెల్యే స్పందించి 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బీజేపీ తరపున డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గూడా ముత్యాలరావు, పూచి ప్రసాద్, కారం రత్నకుమారి, ఆళ్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగలం. -ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి.....

----జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్........




నారాయణపేట జిల్లా ప్రతినిధి,జూన్13నారాయణపేట జిల్లా:-- ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులనుఉపయోగించిప్రజలను మోసగిస్తున్న సందర్భం లో, నారా యణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలందరికీ అవగాహన,అప్రమత్త తతోనే సైబర్ నేరాలనుఅడ్డుకోగల మని ఒక ప్రకటన తెలియజేశారు. ప్రస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటు ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామా న్య ప్రజలకు తెలియాలని అనేక అ వగాహన కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందని,ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నందు టెలి గ్రామ్ నందు సోషల్ మీడియాల లో ఏ పీకే ఫైల్స్ రావడం వాటి ద్వా రా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవి స్తుందని వాటిని అడ్డు కోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుం దని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంట నే (గోల్డెన్ హవర్) లో జాతీయ సై బర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 19 30కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు.ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేర స్తులు వినియోగిస్తున్ననూతన పద్ధ తులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, న కిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపో కుండా ఉండాలని తెలిపారు. సైబ ర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెం ట్ ఫ్రాడ్లు ముఖ్యంగా డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇ న్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కు వగా చూపిస్తారని ఒకవేళ డబ్బు లను తీయాలి అనుకుంటే రాకుం డా ఉంటాయని తెలియచేశారు.జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నే రాల పైన విస్తృతంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని పో లీసు అధికారులకు ఎస్పీ తెలిపా రు.

## కష్టంలోనూ సంబరం - ఉపాధి హామీ పనిలో కూలీ దంపతుల పెళ్లిరోజు వేడుక......



అశ్వరావుపేట ఆర్సి/ జూన్ 13):పని చోట కూడా మనుషుల మధ్య మమకారం ఉంటుందనడానికి నారాయణపురంలో జరిగిన ఈ సంఘటనే నిదర్శనం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నారాయణపురంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. విరామ సమయంలో కూలీలంతా ఒకచోట కూర్చున్నారు. అదే సమయంలో కూలీగా పనిచేస్తున్న ఆకుల శ్రీను, దుర్గ దంపతుల పెళ్లిరోజు రావడంతో ఆ ప్రాంతమంతా పండగ వాతావరణం నెలకొంది.తోటి కూలీలంతా ఒక్కసారిగా ఆ దంపతుల చుట్టూ చేరారు. పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్న పూలదండలు వేసి, తీపి పంచి సంతోషాన్ని పంచుకున్నారు. కష్టమైన పని మధ్యలోనూ



ఈ చిన్న వేడుక అందరి ముఖాల్లో చిరునవ్వులు తెప్పించింది. రోజు కూలీ చేసుకునే వారైనా, మనసు మాత్రం బంగారం అని ఈ ఘటన చాటి చెప్పింది. పని చేసే చోటే కుటుంబంలా మారిన ఈ సందడి అందరినీ ఆకట్టుకుంది.

## 22న పారిశ్రామికవేత్తలతో సదస్సు... ఏర్పాట్లపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశం



ఒంగోలు జూన్ 13జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు ఈనెల 22వ తేదీన పారిశ్రామికవేత్తలతో ప్రత్యేక సదస్సు ( ఎలైట్ బిజినెస్ మీట్ ) నిర్వహించాలని కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబు నిర్ణయించారు. దీనికి ఒంగోలులోని ఎస్.జీ.వి.ఎస్. కన్వెన్షన్ హాలును వేదికగా ఎంపిక చేశారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఈ సదస్సు ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవలసిన చర్యలపై శనివారం సంబంధిత అధికారులతో తన క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సదస్సు విజయవంతం అయ్యేందుకు ఇప్పటినుంచే దృష్టి సారించాలని వారికి దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని సహజ వనరులు, మానవ వనరులను వివరిస్తూ, పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను తెలుపుతూ వివిధ రంగాలలోని పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పంపాలని చెప్పారు.ఈ సమావేశంలో డీ.ఆర్.వో. మాధురి, ఒంగోలు ఆర్.డీ.వో. చంద్రశేఖర్ నాయుడు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మదన్ పాల్గొన్నారు.

## నేతన్నలకు ఆధునిక పనిముట్లు పంపిణీ తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి

తాడిపత్రి,జూన్ 13 : నేతన్నలు ప్రస్తుత కాలానికి అనుగుణంగా కొత్త టెక్నాలజీని




అలవర్చుకుని,ఆర్థికంగా ముందడుగు వేయాలని తాడిపత్రి శాసనసభ్యులు జె.సి.అస్మిత్ రెడ్డి ఆకాంక్షించారు.శనివారం తాడిపత్రి పట్టణంలోని ఆయన స్వగృహంలో శ్రీ చింతల వెంకటరమణ స్వామి క్లస్టర్ అభివృద్ధి పథకం కింద చేనేత కార్మికులకు ఆధునిక పనిముట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా రూ.49 లక్షల వ్యయంతో మొత్తం 180 మంది చేనేత సోదర సోదరీమణులకు అధునాతన చేనేత పరికరాలను పంపిణీ చేశారు.గన్నెవారిపల్లి కాలనీ,ఎర్రగుంటపల్లి,చిన్న పొలమడ,పెద్ద పొలమడ,అక్కంపల్లి గ్రామాలకు చెందిన చేనేత లబ్ధిదారులు ఈ పరికరాలను అందుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..నేతన్నలు నూతన వరవడిలో మగ్గం చీరలు నేస్తూ క్లస్టర్ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఇప్పుడు పంపిణీ చేసిన ఆధునిక పనిముట్లు చేనేతకారుల శ్రమను గణనీయంగా తగ్గిస్తాయని,ఎక్కువ రోజులు సులభంగా పనిచేసుకునేందుకు




దోహదపడతాయని తెలిపారు.ఈ పరికరాలను సద్వినియోగం చేసుకుని నేతన్నలు సుఖమయ జీవితాన్ని గడపాలని ఆయన కోరారు.

## ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి.

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.
- విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది.
- 70 కోట్ల రూపాయల నిధులతో గూడెం దేవాలయ అభివృద్ధికి చర్యలు.
- గూడెం గుట్ట పరిధిలో 74 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు భూమి పూజ.





మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- జూన్ 13 ) ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం గుట్ట శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులను రాష్ట్ర ఐటి ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర షెడ్యూల్ తెగలు, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ ధర్ని మధుకర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ మహంకాళి స్వామి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి 2 వేల 216 కోట్ల రూపాయలతో చర్యలు తీసుకుంటున్నామని, సరస్వతి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, రాబోవు గోదావరి పుష్కరాలలో పుష్కర ఘాట్ల నిర్మాణం, అవసరమైన వసతుల కొరకు 1 వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. బాసర నుండి భద్రాచలం వరకు 802 కోట్ల రూపాయలతో ఆధ్యాత్మిక కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు 70 కోట్ల రూపాయల నిధులతో గూడెం దేవాలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని, పిప్రి వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి చే గూడెం ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి 37 రోజుల వ్యవధిలోనే పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఆధ్యాత్మిక క్షేత్రాల పునరుద్ధరణకు భారీగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధిలో భాగంగా గూడెం గుట్ట పరిధిలో 74 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అన్ని రంగాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో విద్య, వైద్యం, వ్యవసాయ, ఆధ్యాత్మిక రంగాల అభివృద్ధిలో నియోజకవర్గ శాసనసభ్యులు కృషి అభినందనీయమని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు భవిష్యత్తులో ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుమాట్లాడుతూ దేవాదాయ శాఖ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. రాబోవు గోదావరి పుష్కరాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా మంచిర్యాల నియోజకవర్గంలో ఏ ఒక్క పంట ఎండిపోలేదని, ప్రకృతితో కలిసి జీవిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలతో పాటు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.అనంతరం పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 9 కోట్ల 70 లక్షల రూపాయల మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ సంఘ భవనాల నిర్మాణం, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 2 కోట్ల 30 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో సి.సి. రోడ్డు పనులు, 2 కోట్ల రూపాయలతో మురుగునీటి కాలువ నిర్మాణ పనులు, దండేపల్లి మండలం గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం పరిధిలో 58 ఓట్ల రూపాయల అంచనా నిధులతో ఆలయ పున నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాలలోని మోదెల, ద్వారక, గుడి రేవు గ్రామాల సమీపంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎడమవైపున 74 కోట్ల 40 లక్షల రూపాయల అంచనా నిధులతో మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

## సరిహద్దు దాటి భారత్‌లో అడుగుపెట్టిన పాకిస్థానీ.. దొరికేశాడు..



శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో సిమ్రీ గ్రామం సమీపంలో ఓ పాకిస్థాన్ పౌరుడిని అధికారులు పట్టుకున్నారు. భద్రతా పరంగా దీన్ని భారీ విజయంగా చెప్పుకోవచ్చు. భారత సైన్యం చినార్ వారియర్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు కలిసి నిర్వహించిన 'ఆపరేషన్ సిమ్రీ' ఫలితంగా అతడు దొరికాడు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ పాకిస్థాన్ పౌరుడు అనుమానాస్పదంగా నియంత్రణ రేఖను దాటాడు. నిర్దిష్ట నిఘా సమాచార ఆధారంగా అప్రమత్తమైన చినార్ వారియర్స్, జమ్మూకశ్మీర్ పోలీసుల సంయుక్త బృందం ఆ వ్యక్తిని అడ్డుకుని, భద్రతా ఉల్లంఘన జరిగే అవకాశాన్ని నివారించింది. "నిర్దిష్ట నిఘా సమాచార ఆధారంగా, అప్రమత్తంగా ఉన్న చినార్ వారియర్స్ జమ్మూ కశ్మీర్ పోలీసులతో కలిసి జూన్ 12న కుప్వారాలోని సిమ్రీ గ్రామం సమీపంలో అనుమానాస్పద పరిస్థితుల్లో నియంత్రణ రేఖ దాటిన ఓ పాక్ పౌరుడిని పట్టుకున్నారు. వేగంగా స్పందించిన చినార్ వారియర్స్, జమ్మూకశ్మీర్ పోలీసుల సంయుక్త బృందం ఆ వ్యక్తిని అడ్డుకుని, భద్రతా ఉల్లంఘన జరిగే ప్రమాదాన్ని నివారించింది. చొరబాటుదారుడిపై ప్రస్తుతం దర్యాప్తు సాగుతోంది" అని చినార్ కార్ప్స్ ఎక్స్ ద్వారా పోస్టు చేసింది. నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) అంటే భారత్, పాకిస్థాన్ అధీన ప్రాంతాల మధ్య ఉన్న సైనిక విభజన రేఖ. ఈ ప్రాంతం చాలా కీలకం. ఉగ్రవాదులు చొరబడకుండా సైనికులు నిరంతరం పనిచేయాల్సి ఉంటుంది.

## డీకే శివకుమార్‌కు కొత్త తలనొప్పి.. ఇదేం కర్మరా బాబు



బెంగళూరు: కర్ణాటక రాజకీయాలు రోజుకో మలుపుతిరుగుతున్నాయి. ఎన్నో అపసోపాలు పడి ఎట్టికేలకు ముఖ్యమంత్రి పీఠం అధిరోహించిన డీకే శివకుమార్‌కు అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. కొద్దిరోజుల క్రితం తనకు కీలక శాఖ కేటాయించలేదని పార్టీ సీనియర్ నేత రామలింగారెడ్డి రాజీనామా అనంతరం అది సద్దుమణగడం జరిగింది. ఇప్పుడు తాజాగా మరోనేత డీకే శివకుమార్‌పై అసమ్మతి గళం వినిపిస్తున్నారు. కన్నడ మంత్రి కృష్ణ బైరేగౌడకు ఇటీవల జరిగిన క్యాబినేట్ విస్తరణలో బెంగళూరు డెవలఫ్‌మెంట్ ఫోర్ట్ పోలియో కేటాయించారు. అయితే అందులో కీలకమైన గ్రేటర్ బెంగళూరు అభివృద్ధి బాధ్యతలు సీఎం వద్దే ఉండటం, బీడీఏ, బీఎంఆర్‌డీఏ వంటి కీలక సంస్థలు కూడా ఆయన పరిధిలో ఉండడంతో ఆయనకు అధికార విభజనపై గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో కృష్ణబైరే గౌడ స్పందించారు. తనకు కేటాయించిన ఫోర్ట్ పోలియోపై స్పష్టతనివ్వాలని సీఎం శివకుమార్‌ను కోరారు. కృష్ణబైరే గౌడ మాట్లాడుతూ " నాకు ఎలాంటి అసంతృప్తి లేదు. బెంగళూరు అభివృద్ధిని పర్యవేక్షించే కష్టమైన బాధ్యతను పార్టీ నాకు అప్పగించింది. ఇది చాలా కఠినమైన పని. నేను దీనిని అధికార సమస్యగా చూడటం లేదు. ఇలాంటి బాధ్యత తీసుకునేటప్పుడు స్పష్టత ఉండాలి, ఎందుకంటే నేను ఏ బాధ్యత తీసుకున్నా నా వైపు నుండి జవాబుదారీతనం ఉంటుంది. స్పష్టత ఉన్నప్పుడే మనం ఫలితాలను అందించగలం," అని గౌడ అన్నారు.నాకు ఒక బాధ్యత ఇచ్చినప్పుడు దానిపై స్పష్టత ఆశిస్తానని పేర్కొన్నారు. అయితే ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని సీఎం తనకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాగా ఈ అంశంపై కృష్ణబైరే గౌడ ఇదివరకే అధిష్ఠానంతో చర్చించడానికి ఢిల్లీ వెళ్లినట్లు సమాచారం. ఇక కర్ణాటకలో గత వారం కేబినెట్ విస్తరణలో మొత్తం 13 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయగా.. ఇంకా 21 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలపై తీవ్ర స్థాయిలో లాబీయింగ్ కొనసాగుతోంది. ఒక్కో శాఖ కేటాయింపే ఇప్పుడు రాజకీయ ప్రాధాన్యం పొందుతుండటంతో కాంగ్రెస్‌లో అంతర్గత సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.

## భారత్ తదుపరి ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్



ఢిల్లీ: కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత తదుపరి ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్‌ను నియమించింది. ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పదవీ కాలం జూన్ 30 నుంచి ముగుస్తుంది. ఆరోజే ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్ బాధ్యతలు స్వీకరిస్తారించనున్నట్లు తెలుస్తోంది. ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ పదవీకాలం మూడు సంవత్సరాలు లేదా ఆయనకు 62 ఏళ్ల వయస్సు వచ్చే వరకు, ఈ రెండింటిలో ఏది ముందు అయితే అది వర్తిస్తుంది.ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ది ఆర్మీ స్టాఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ సేవలందిస్తున్నారు, ఖడక్ వాస్లాలోని ప్రతిష్టాత్మక 'నేషనల్ డిఫెన్స్ అకాడమీ' (చీణూ) పూర్వ విద్యార్థి. ఆయన డిసెంబర్ 1986లో ఆయన భారత సైన్యంలో చేరారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత ఆర్మీకి సేవలందిస్తున్నారు. విస్తృతశ్రేణి కమాండ్, స్టాఫ్,లాంటి పలు వ్యూహాత్మక బాధ్యతలు నిర్వహించారు. గతంలో లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ గతంలో సాయుధ రెజిమెంట్‌కు, సాయుధ బ్రిగేడ్ తిరుగుబాటు నిరోధక దళానికి కమాండర్‌గా పనిచేశారు. ప్రతిష్టాత్మక సుదర్శన్ చక్ర కార్ప్స్‌కు నాయకత్వం వహించారు. ఢిల్లీ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ జీవోసీగా పని చేశారు. కాగా ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది జూన్ 2024 లో బాధ్యతలు స్వీకరించారు.

## తెలంగాణలో ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్



హైదరాబాద్: తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. దట్టమైన మబ్బులు నగరాన్ని కమ్మేశాయి. పలు చోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తోంది. సూర్యాపేట, యాదాద్రి జిల్లాలకు రెడ్ అలర్ట్.. హైదరాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్‌కు ఆరెంజ్ అలర్ట్.. మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. సిద్దిపేట్, జగిత్యాల, భద్రాద్రి జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను వాతావరణ శాఖ ప్రకటించింది. హైదరాబాద్‌లోని కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఇబ్రహీంపట్నం, ఆదిభట్లలో కుండపోత వర్షం కురుస్తోంది. సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలో భారీ వర్షం పడుతోంది. సదాశివపేటలో ఈదురుగాలులకు చెట్లు విరిగిపడ్డాయి. భారీ వర్షానికి శంషాబాద్ అతలాకుతలమైంది. శంషాబాద్ ప్రధాన రహదారి చెరువును తలపిస్తోంది. బస్టాప్ సెల్లార్‌లోకి వరద నీరు చేరింది. శంషాబాద్‌లో భారీవర్షంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. 16 తేదీ నుంచి అధిక వర్షాపాతం నమోదవుతుందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారి శ్రావణి తెలిపారు. వరుసగా మూడు రోజులు తమ ప్రాంతంలో వర్షాలు కురిస్తేనే రైతులు విత్తనాలు వేసుకోవాలని ఆమె సూచించారు. హైదరాబాద్‌లో 17,18 తేదీలలో భారీ వర్ష సూచన ఉందని.. ఎల్‌నీలో ఎఫెక్ట్ ఆగస్ట్,సెప్టెంబర్‌లో ఉంటుందన్నారు. ఎల్‌నీలో ప్రభావంతో చలికాలంలో ఎండలు ఎక్కువ ఉంటాయని.. ఎండాకాలం ఉండాల్సిన వేడి కంటే ఎక్కువ నమోదు అవుతుందని తెలిపారు.

# మందుల్లేకుండా కేన్సర్ చికిత్స!

### నానో కణాలతో సాధ్యమంటున్న శాస్త్రవేత్తలు
### ఎలుకలపై ప్రయోగాలు విజయవంతం
### రొమ్ము కేన్సర్ కణితి పెరుగుదల స్టాప్!
### ఇజ్రాయెలీ శాస్త్రవేత్తల ఘనత



మందుల్లేకుండా కేన్సర్‌ను నయం చేస్తానని ఎవరైనా చెప్పారనుకోండి.. అస్సలు నమ్మబుద్ధి కాదు. అయితే ఇప్పటికిప్పుడు కాదు కానీ.. భవిష్యత్తులో ఈ అద్భుతం సాధ్యమే అంటోంది టెక్నియాన్ విశ్వవిద్యాలయం. ఇజ్రాయెల్‌లోని ఈ సంస్థ ఈ దిశగా చేస్తున్న ప్రయత్నాలు మంచి ఫలితాలిచ్చాయి. నానో స్థాయి గుళికలతో ఎలుకలపై జరిపిన ప్రయోగాల్లో కఠినమైన ట్రిపుల్ నెగటివ్ రొమ్ము కేన్సర్ కణితి పెరుగుదల మందగించినట్లు స్పష్టమైంది. కేన్సర్ బారిన పడితే మరణం తథ్యమన్న కాలం ఎప్పుడో పోయింది. కానీ.. పూర్తిస్థాయి చికిత్స కూడా ఇప్పటివరకూ అందుబాటులో లేదు. కీమోథెరపీ, శస్త్రచికిత్స, రేడియేషన్ వంటి సంప్రదాయ పద్ధతులతో మనిషి జీవితకాలాన్ని గణనీయంగా పెంచుకునే వీలైతే ఉంది. కానీ.. వీటితో దు?రష్ప్రభావాలు చాలా ఎక్కువ. టెక్నియాన్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలు ఈ పరిస్థితిని సమూలంగా మార్చేయగల సామర్థ్యమున్నవి. అత్యాధునిక నానో కణాలను తయారు చేసిన వీరు చుక్క మందు కూడా ఇవ్వకుండానే ట్రిపుల్ నెగటివ్ రొమ్ము కేన్సర్ కణితి పెరుగుదలను నిలిపివేయగలిగారు. ఇదెలా సాధ్యమో తెలుసుకోవాలంటే కేన్సర్ కణాలు మన రోగ నిరోధక వ్యవస్థను ఏమార్చేందుకు వేసే ఎత్తుల గురించి అర్థం చేసుకోవాలి. శరీరంలోకి చేరే హానికారక సూక్ష్మజీవులతోపాటు అదుపు తప్పిన కణాలను కూడా ఏరి వేసేందుకు రోగ నిరోధక వ్యవస్థలో కొన్ని రకాల కణాలు నిత్యం పనిచేస్తూనే ఉంటాయి. వీటిని టీ--సెల్స్ అంటారు. కేన్సర్ కణాలు రోగ నిరోధక వ్యవస్థ కళ్ల నుంచి తప్పించుకునేందుకు రకరకాల వ్యూహాలను అనుసరిస్తూంటుంది. ఇందులో భాగంగా కొన్ని రకాల తెల్ల రక్త కణాలను హైజాక్ చేసి కణితి పెరిగేందుకు ఉపయోగించుకుంటాయి. అంతేకాకుండా... రోగ నిరోధక వ్యవస్థ కేన్సర్ కణాలను గుర్తించకుండా చేస్తుంటాయి. టెక్నియాన్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ఈ హైజాకింగ్‌ను లక్ష్యంగా చేసుకుని తమ చికిత్స పద్ధతిని అభివృద్ధి చేశారు.

### కణితి చుట్టూ రక్షణ కవచంగా...

టెక్నియాన్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు తయారు చేసిన నానో కణాలను ఎంపీసోమ్స్ అని పిలుస్తున్నారు. కణితిని అతుక్కునేందుకు ఇవి కేన్సర్ కణాలు హైజాక్ చేసిన తెల్ల రక్త కణాలతో పోటీపడతాయి. తద్వారా కణితికి ఒక రక్షణ కవచంగా ఏర్పడి అది మరింత పెరగకుండా నిరోధిస్తాయి. కేన్సర్ కణాలపై, ప్రీ క్లినికల్ మౌస్ మోడళ్లలోనూ ఈ నానో కణాలను వాడినప్పుడు అవి కణితి చుట్టూ అసాధారణ స్థాయిలో గుమికూడినట్లు, పెరుగుదలను నిరోధించినట్లు స్పష్టమైంది. ఈ ఎంపీసోమ్స్‌ను సులువుగా తయారు చేసేందుకు శాస్త్రవేత్తలు ఒక పద్ధతిని అభివృద్ధి చేశారు. నిమిషానికి 20 మిల్లీలీటర్ల నానో కణాలను అంటే గంటకు సుమారు 1.2 లీటర్లు తయారు చేయగలమని ఈ పరిశోధనలకు నేతృత్వం వహించిన ఓఫ్రీ విజెన్‌బ్లిట్ తెలిపారు. పైగా వీటి తయారీకి వాడిన పదార్థాలు సురక్షితమైనవని ఎఫ్‌డీఏ సైతం 'జనరలీ రికగ్నైజ్డ్ యాస్ సేఫ్'గా గుర్తించినవి కావడం గమనార్హం. ట్రిపుల్ నెగటివ్ రొమ్ము కేన్సర్ సంప్రదాయ చికత్స పద్ధతులకు సులువుగా లొంగదని, ఎంపీసోమ్స్‌తో తాము కణితి పెరుగుదలను నిరోధించడం కేన్సర్ చికిత్సలో చాలా పెద్ద మార్పు అని చెప్పారు. పరిశోధన ఫలితాలు ఏసీఎస్ నానో జర్నల్ తాజా సంచికలో ప్రచురితమయ్యాయి.

# ఇది సర్కారీ నిర్లక్ష్యం!

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జనం సుదీర్ఘకాలం పోరాడి, ఎన్నో బలిదానాలు చేసి సాధించు కున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటుపరం చేసి తీరాలన్న పాలకుల యావ 8 మంది కార్మికుల నిండు ప్రాణాలు తీసింది. సోమవారం సాయంత్రం స్టీల్ మెల్టింగ్ షాప్ (ఎస్ఎంఎస్)--1లో ద్రవపు ఉక్కును మోసుకెళ్తున్న భారీ లాడెల్‌లో హఠాత్తుగా విస్ఫోటం సంభవించి, అక్కడ పనిచేస్తున్న 8 మంది క్షణాల్లో మాంసపు ముద్దలుగా మిగలగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. 1,600 డిగ్రీల సెల్సియస్‌తో సలసలకాగుతున్న ఆ ఉక్కు ద్రవం... సమీపంలోని భారీ క్రేన్‌పై పడి అది పూర్తిగా దగ్ధమైందంటే దాని తీవ్రత ఎంతటిదో గ్రహించవచ్చు. ఉద్దేశపూర్వకంగా, నిర్లక్ష్యంతో వ్యవహరించిన పర్యవసానంగా చోటుచేసుకున్న ఈ మరణాలు నిజానికి హత్యలు. దీన్ని కప్పిపుచ్చుకోవటానికే మంత్రి నారా లోకేశ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం పడరాని పాట్లు పడ్డారు. సీఎం చంద్రబాబు పత్తాలేరు. ముందురోజు వెళ్లిన హోంమంత్రి అనిత కార్మిక కుటుంబాలను పలకరించే ధైర్యం లేక అట్నుంచి అటే పలాయనం చిత్తగించారు. లోకేశ్, పవన్ అర్థంపర్థం లేని మాటలు మాట్లాడి కార్మికుల ఆగ్రహాన్ని చవిచూశారు. 'అకటా వికటపు రాజుకు అవివేకపు మంత్రులు, చాదస్తపు పరివారం...' అనే నానుడి మనకు ఉండనే ఉంది. అందుకు తగినట్టే కార్మిక నేతలు అడిగే ప్రశ్నలకు జవాబు చెప్ప లేక, రంకెలేస్తూ 'మీకెందుకు... మీ ఇంట్లో ఎవరైనా పోయారా?' అంటూ లోకేశ్ మాట్లా డిన తీరు ఆయన కుసంస్కారానికి నిదర్శనం. రెండేళ్లనుంచి మంత్రిగా ఉన్నా పవన్ అపరిపక్వతను వదుల్చుకోలేకపోతున్నారని ఆయన తీరు తేటతెల్లం చేసింది. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కర్మాగారాన్ని అమ్మేయాలని చూస్తే తానే అడ్డుకున్నారట. ఘటన జరిగిన కర్మాగారం ఏమిటో, అది ఎవరి అధీనంలో ఉంటుందో కూడా ఆయనకు తెలియ దన్నమాట! పైగా పోరాడదామంటే కార్మికులు కదల్లేదట!! ఇంత పెద్ద విషాద ఘటన తర్వాత, ఇలా చవకబారు మాటలు మాట్లాడటానికి ఆయనకు సిగ్గనిపించలేదు. పైగా 2021లో దీన్ని ప్రైవేటీకరించాలనుకుంటే అప్పటి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంఅసెంబ్లీలో తీర్మానం చేయించి అడ్డుకుందని అదే నగరంలో కేంద్ర ఉక్కుగనుల మంత్రి హెచ్‌డి కుమారస్వామి చెప్పి ఇంకా 24 గంటలు గడవకుండానే అబద్ధాలు చెప్పడానికి ఎంత ధైర్యం ఉండాలి! ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వం తరఫున వచ్చినవారిపై సహజంగానే ఆగ్రహా వేశాలు పెల్లుబుకుతాయి. పైగా విశాఖ ఉక్కును రక్షిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకొచ్చినవారు గనుక, మీరేం చేశారని ప్రశ్నిస్తారు. 'అప్రయోజకుడికి అహంకారం ఎక్కువన్న'ట్టు గొంతు చించుకుని



దబాయిస్తే కార్మికలోకం నోరుమూసుకుని పడి ఉంటుందని లోకేశ్ అనుకుంటున్నట్టున్నారు. ఒకప్పుడు వేలమంది ఉద్యోగులతో కళకళ్లాడుతూ ఉత్పాదనలో దేశంలోనే నంబర్ వన్‌గా, నవరత్నాల్లో ఒకటిగా పేరు తెచ్చుకున్న పరిశ్రమను ఉద్దేశపూర్వకంగా చిదిమేస్తుంటే... ప్రైవేటుపరం చేయడానికి పావులు కదుపుతుంటే నిలదీయటం నేరమా? ఇంతవరకూ కర్మాగారంలో 7,500 మంది కాంట్రాక్టు కార్మికుల్ని తొలగించారు. నిపుణులైన 6,000 మందిని పనిలో నుంచి తీసేశారు. స్వచ్ఛంద పదవీ విరమణ పేరిట మరో 2,000 మందిని పంపేశారు. మరోపక్క ఉత్పాదకత పెంచాలని కార్మికుల్ని వేధిస్తున్నారు. 30 ఏళ్లనాటి బ్యాటరీలేఇంకా వినియోగిస్తుండగా, కొన్ని విడి భాగాలు పనికి రాకుండా పోయాయని చెప్పినా అరణ్యరోదనైంది. పైగా విశాఖ ఉక్కు ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఉక్కు తయారీలో నాసిరకం రసాయనాలను వాడుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుత విషాద ఘటనకు ఇవన్నీ కారణమే. అందుకే ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు జరగాలి. కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నట్టు మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం, ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలి. ఇదే నగరంలో ఎల్‌జీ పాలిమర్స్‌లో ప్రమాదం జరిగినప్పుడు నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెనువెంటనే మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున అంద జేశారు. ఇప్పటికైనా సీఎం చంద్రబాబు విశాఖ ఉక్కు విషయంలో డ్రామాలు కట్టిపెట్టి దాని ప్రైవేటీకరణను అడ్డుకోవాలి.

# 'ఫిఫా'కు అమెరికా గండం!



మరికొన్ని గంటల్లో ప్రపంచవ్యాప్త సాకర్ అభిమానులను 39 రోజులపాటు ఊగించి, శాసించే క్రీడా సంరంభం మొదలుకాబోతోంది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ సంఘాల సమాఖ్య(ఫిఫా) నేతృత్వంలో గురువారం అర్ధరాత్రి 12.30 దాటాక (భారత కాలమానం ప్రకారం చెప్పాలంటే శుక్రవారం) ప్రపంచ ప్రసిద్ధ మెక్సికో సిటీ స్టేడియం(ఎస్టాడియో అజకా) వేదికగా మెక్సికో--దక్షిణాఫ్రికా జట్ల మధ్య సాగే తొలి పోరుతో ఈ జాతరకు అంకురార్పణ జరుగుతుంది. 96 యేళ్ల వరల్డ్ కప్ చరిత్రలో ఇలా మూడు దేశాల్లో ఈవెంట్లు నిర్వహించటం ఇదే తొలిసారి. అమెరికా, కెనడా, మెక్సికో 'ఐక్యంగా, ఒక్కటిగా' నినాదంతో కలిసికట్టుగా బిడ్ వేసి గెల్చుకున్నాయి. ఈసారి జట్ల సంఖ్య 32 నుంచి 48కి పెరగటంతో 104 మ్యాచ్‌లు జరుపుతున్నారు. వీటన్నిటినీ ఈ మూడు దేశాల్లోని 16 నగరాల్లో నిర్వహించనుండగా, ఇందులో 78 మ్యాచ్‌లు, కీలక ఈవెంట్లు తమ దగ్గరే ఉండేలా అమెరికా చూసుకుంది. మెక్సికో, కెనడా చెరి 13 నిర్వహిస్తాయి. 'క్రీడలు ప్రపంచాన్ని ఏకం చేస్తాయి... దేశాల మధ్య సరిహద్దులు చెరిపేస్తాయి' అని క్రీడల నిర్వాహకులు తరచు చెప్పేదంతా బడాయి తప్ప నిజం కాదని మళ్లీ రుజువైంది. 'కొత్త బిచ్చగాడు పొద్దెరగడ'న్నట్టు ఈమధ్య శ్వేతజాతి దురహంకారాన్ని ఒళ్లంతా పులుముకుంటున్న అమెరికా, అతిగా వ్యవహరిస్తూ ఈ సంరంభాన్ని నీరుగార్చే పోకడ లకు పోతోంది. ఫిఫా రిఫరీ, సోమాలియా క్రీడాకారుడు ఒమర్ అర్టన్ ఈ సంరంభం కోసం మయామీలో దిగిన వెంటనే ఆయన్ను వెనక్కి పంపింది. ఒమర్‌కు దౌత్య వీసా కూడా ఉంది. అతను 'జాతీయ భద్రత'కు ముప్పు తెస్తాడంటోంది అమెరికా. ఇరాన్ బృందానికి కూడా ఇలాంటి చేదు అనుభవమే ఎదురైంది. అరిజోనాలో శిక్షణ మ్యాచ్‌లు నిర్వహించుకోవాల్సిన ఆ బృందం ఈ కారణంగా మెక్సికోకు మార్చుకోవాల్సి వచ్చింది. మ్యాచ్ జరిగే రోజున వచ్చి వెనుదిరగాలట! ఇలాంటి ఆంక్షలు సహజంగానే ఆటగాళ్ల మానసిక స్థైర్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి. అమెరికా ఉన్మాదం అక్కడితో ఆగలేదు. మ్యాచ్‌లలో ఇరాన్ అభిమానులుగా వచ్చే వారికి సైతం వీసాలు ఎగ్గొట్టింది. షికాగో విమానాశ్రయంలో దిగిన ఇరాక్ బృందం వైస్ కెప్టెన్ ఆయమాన్ హుస్సేనీని నిర్బంధించి, ఏడుగంటలపాటు ప్రశ్నలతో వేధించి, సోదాలు జరిపి విడిచిపెట్టింది. ఆయనతో వచ్చిన బృందం ఫొటోగ్రాఫర్‌ని వెనక్కి పంపింది. సెనెగల్, మొరాకో, ఉజ్బెకిస్తాన్ బృందాల్ని దుస్తులు విప్పించి నేరగాళ్ల మాదిరిగా పరిగణించారు. 90 మంది మొరాకో అభిమానులకూ ఈ 'మర్యాదే' ఎదురైంది. వారి రాకపై సందేహాలున్నాయట! దక్షిణాఫ్రికా బృందం వీసాల కోసం దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా ఇంతవరకూ తేల్చలేదు. ఇప్పటికే అమెరికాలో హోటల్ గదులు రిజర్వ్ చేయించుకోవటంతో పలువురికి లక్షల డాలర్లు వృథా అయ్యాయి. చిత్రమేమంటే... ఈ క్రీడాకారులూ, వారి అభిమానుల్లో ఒక్కరంటే ఒక్కరికి కూడా నేరచరిత్ర లేదు. నిజానికి ఉగ్రవాదమంటే వణికే అమెరికా ఈ దేశాలన్నిటిపైనా పలు సందర్భాల్లో దురాక్రమణలకు దిగింది. వాటిని వల్లకాళ్లుగా మార్చింది. అధినేతలను కాల్చిచంపింది. దీన్ని ఏమనాలి? చేసిందంతా చేసి దొంగే 'దొంగ... దొంగ' అని అరిచి నట్టు ఇప్పుడీ వికృత చర్యలేమిటి? విషాదమేమంటే ఇదంతా చూస్తూ కూడా ఫిఫా నోరుమూసుకుని కూర్చోవటం! అమెరికాలో ఫిఫా ఈవెంట్లు జరిగితే సమస్యలొస్తాయే మోనని 2017లో ఒక సందర్భంలో ఫిఫా అధ్యక్షుడు గియానీ ఇన్‌ఫాంటినోను అడిగితే... 'ఫిఫా ఏం చెప్తే అదే చెల్లుతుంది. అమెరికా మొండికేస్తే అక్కడ వేడుకలు రద్దవుతాయి' అని గంభీరంగా చెప్పారు. ఇప్పుడు వీసా నిరాకరణలూ, వేధింపులూ ఆతిథ్యం ఇచ్చే దేశానికి సంబంధించినవని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఎందుకీ పిరికితనం? 2013లో బ్రెజిల్‌నూ, 2022లో ఖతార్‌నూ వరల్డ్ కప్ ఈవెంట్‌లు రద్దవుతాయని బెదిరించి, ప్రత్యేక చట్టాలు చేయించినప్పుడు ఈ 'విశాల హృదయం' ఎటుపోయింది? దక్షిణార్ధగోళ దేశాలంటే చులకనా? అప్పట్లో ఖతార్‌లో స్వేచ్ఛ లేదంటూ నోళ్లు నొక్కుకుని నిరసన తెలిపిన జర్మనీ ఆటగాళ్లు ఈసారి అమెరికాలో ఆ సాహసం చేయగలరా? కడివెడు పాలల్లో విషపు చుక్కలా ఉన్న అమెరికా తీరుపై కళ్లుమూసుకుంటే భవిష్యత్తులో ఇలాంటి ఈవెంట్లపై అందరిలోనూ ఆసక్తిపోతుందని ఫిఫా గుర్తించాలి.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

ఆదివారం - 14 - జూన్ - 2026

# ఏఐ సంక్షోభం.. ఏం చేయాలో ఆలోచించాలి!




ప్రపంచంలోని టాప్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీల్లో ఒకటిగా ఉన్న జేపీ మోర్గాన్ చేజ్ సీఈఓ జామీ డిమోన్ టెక్నాలజీలో వస్తున్న మార్పులపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. మొన్నటి వరకు వర్క్ ఫ్రమ్ హోమ్ సంస్కృతిని తీవ్రంగా వ్యతిరేకించిన డిమోన్.. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వల్ల పని దినాలు తగ్గుతాయని అంచనా వేయడం గమనార్హం.

## వారానికి 3.5 రోజుల పనే!

బ్లూమ్‌బెర్గ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో డిమోన్ మాట్లాడుతూ.. ఏఐ ప్రభావంతో భవిష్యత్ తరాల జీవనశైలి పూర్తిగా మారిపోతుందని పేర్కొన్నారు. 'వచ్చే మూడు నాలుగు దశాబ్దాల్లో మన పిల్లలు వారానికి కేవలం నాలుగు లేదా మూడున్నర రోజులు మాత్రమే పని చేసే స్థాయికి ఏఐ ఉత్పాదకతను పెంచుతుంది' అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికత వల్ల పని గంటలు తగ్గి వర్క్-లైఫ్ బ్యాలెన్స్ మెరుగుపడటం అనేది ఒక అద్భుతమైన విషయం అన్నారు.

## జేపీ మోర్గాన్‌లో ఇప్పటికే ఏఐ జోరు

కేవలం అంచనాలు వేయడమే కాకుండా, తన బ్యాంకులో ఇప్పటికే ఏఐని భారీగా వినియోగిస్తున్నట్లు డిమోన్ వెల్లడించారు. మోసాల గుర్తింపు, రిస్క్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్, ఎర్రర్ రిడక్షన్ వంటి చాలా విభాగాల్లో ఏఐని వాడుతున్నట్లు చెప్పారు. సంస్థలోని సుమారు 1,50,000 మంది ఉద్యోగులు ఇప్పటికే లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ ఉపయోగిస్తున్నట్లు పేర్కొన్నారు. 'సాంకేతికత ఎప్పుడూ ఉద్యోగాలను మారుస్తూనే ఉంటుంది. కానీ ఏఐ తెచ్చే మార్పులు వేగంగా ఉంటాయి. ప్రభుత్వం, వ్యాపార సంస్థలు ఈ మార్పునకు ఇప్పుడే సిద్ధం కావాలి' అని జామీ డిమోన్ తెలిపారు.

ఉద్యోగ ముప్పుపై హెచ్చరిక

ఒకవైపు ఆశావాదాన్ని ప్రకటిస్తూనే, మరోవైపు ఉద్యోగాల తొలగింపుపై డిమోన్ వాస్తవాలను బయటపెట్టారు. పరిశ్రమలు ఏఐని స్వీకరించే క్రమంలో ఉద్యోగాల నష్టాన్ని తక్కువ అంచనా వేయకూడదని హెచ్చరించారు. రాబోయే ఐదేళ్లలో ఏఐ వల్ల పెరిగే ఉత్పాదకత కారణంగా బ్యాంకులో తక్కువ మంది ఉద్యోగుల అవసరం ఉంటుందని అంగీకరించారు. ఉద్యోగాలు కోల్పోయే వారిని ఎలా ఆదుకోవాలనే అంశంపై ప్రభుత్వాలు, సంస్థలు ఆలోచించాలని సూచించారు.

# వర్జిన్ కోకోనట్‌తో వండర్స్..!



సాధారణ కొబ్బరి తోటను ఒక అద్భుతమైన 'సూపర్ ఫుడ్' ఉత్పత్తి కేంద్రంగా, వ్యవసాయ పర్యాటక స్థలంగా మార్చవచ్చా? నిస్సందేహంగా అంటున్నాడు గోవాకు చెందిన యువ రైతు పారిశ్రామికవేత్త రోహన్. తన తండ్రి నాటిన తోట అది. కొబ్బరి కాయలను మాత్రమే అమ్మేవారు. కరోనా తర్వాత ఈ ఫామ్‌పై దృష్టి సారించిన రోహన్ ఈ తోట రూపు రేఖలు మార్చేశారు. ఐదేళ్లలో తన కలను సాకారం చేసుకున్నారు. కొబ్బరి కాయలు, బోండాలు అమ్మే చోట.. కొబ్బరి పాల నుంచి ప్రత్యేక పద్ధతిలో 'వర్జిన్ కోకోనట్ ఆయిల్'ను ఉత్పత్తి చేసి విక్రయిస్తున్నారు. చెట్టుకు కాసే కాయ నుంచి వర్జిన్ కొబ్బరి నూనె తయారీ వరకు చేసే పనులను స్వయంగా చూడాలనుకునే వారికి ఫామ్ విజిట్‌కు ఆహ్వానిస్తున్నారు. పనిలో పనిగా సంప్రదాయ గోవా గ్రామీణ వంటకాలను రుచిచూపిస్తున్నారు. ఇటు వ్యవసాయ పర్యాటకం, అటు ఆరోగ్యదాయకమైన నూనె ఉత్పత్తితో మంచి ఆదాయం గడిస్తున్న రోహన్ యువ కొబ్బరి 'రైతు పారిశ్రామిక వేత్త'గా ఆదర్శప్రాయుడయ్యారు. కొబ్బరైనా మరొకటైనా కేవలం పండించి ముడిసరుకుగా అమ్మజూపితే రైతుకు దక్కేది మార్కెట్ ధరలో కొంచమే. రూపం మార్చి, కొంచెం వ్యాపార దృష్టిని కలిపి అమ్మటం నేర్చుకుంటేనే రైతుకు ఆర్థిక భద్రత, సుస్థిరత చేకూరుతుంది. రైతులు ఆర్థికంగా నిలబెట్టే మెలకువలు బోధించే నిపుణులు చెబుతుండే ఈ సూత్రాన్ని తు.చ. తప్పకుండా పాటించారు రోహన్. మైక్రోబయాలజిస్ట్‌గా శిక్షణ పొందిన రోహన్ ఎంబీఏ పూర్తిచేసి 2021 వరకు బెంగళూరులో వివిధ సంస్థల్లో దశాబ్దానికి పైగా పనిచేశాడు. కరోనా తర్వాత కుటుంబానికి చెందిన సంప్రదాయ కొబ్బరి తోటపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి గుణాత్మకమైన మార్పు సాధించారు. ఉత్తర గోవాలోని ముల్గావ్ అనే గ్రామంలోని ఒక చిన్న కొబ్బరి తోట వారిది. ఆరోగ్య స్పృహతో కూడిన వర్జిన్ కొబ్బరి నూనె బ్రాండ్‌ను నిర్మించాడు. శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేసి వర్జిన్ కొబ్బరి నూనెను ఉత్పత్తి చేస్తున్నారు. స్థానికులకు జీవనోపాధిని కల్పిస్తున్నారు. సాధారణ కొబ్బరి కాయలను ఉత్పత్తి చెయ్యటానికి బదులు సమాజానికి ఔషధగుణాలు కలిగి ఉండే వర్జిన కొబ్బరి నూనెను గౌరవప్రదంగా ఎలా ఉత్పత్తి చేసి లాభదాయకంగా ఎలా అమ్మొచ్చో తెలియజెబుతున్నారు. 'నిదానంగా తయారు చేసిన నిజమైన ఆహారం' గురించి తెలుసుకోవాలనుకునే వారికి చక్కటి వ్యవసాయాధారిత పరిశ్రమను కళ్ల ముందుంచుతున్నారు.

## నూనె ఉత్పత్తికి ఆరు గంటలు..

ఆ తోటలో రోహన్ తండ్రి చాన్నాళ్ల క్రితం నాటిన దాదాపు 200 ఎత్తుగా ఎదిగిన కొబ్బరి చెట్లు ఉన్నాయి. 150కి పైగా లేత మొక్కలున్నాయి. సాధారణ కొబ్బరి నూనె తలకు రాసుకునే నూనెగా, కొన్ని సార్లు వంట నూనెగా ఉపయోగించడానికి మించి ప్రజలకు మేలైన ఆరోగ్యాన్నందించే సూపర్‌ఫుడ్‌గా అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని అతను నమ్మాడు. కొబ్బరి పాలతో తయారు చేసే వర్జిన్ కొబ్బరి నూనె రూపంలోకి మార్చటానికి రోహన్ వ్యక్తిగత శ్రద్ధతో కృషి చేశారు. పచ్చి కొబ్బరి నుంచి పాలు తీసిన తర్వాత, ఆ పాల నుంచి ట్రేడ్‌మార్క్ చేసిన 'హాట్ ఎక్స్‌ట్రాక్షన్ యాంటీఆక్సిడెంట్ లాడెన్' పద్ధతిలో పోషకాలు పోకుండా నెమ్మదిగా నూనెను వెలికి తీస్తారు. ఈ ప్రక్రియకు 6 గంటల సమయం పడుతుంది. ఫలితంగా నూనె సహజంగా యాంటీఆక్సిడెంట్లు, లారిక్ ఆమ్లంతో సమృద్ధిగా ఉంటుంది. తల్లి పాలలో ఉండే ముఖ్యమైన కొవ్వు ఆమ్లం, దాని యాంటీమైక్రోబియల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది.

## మోస్తరు వేడితో నష్టం లేదు

'ఈ ప్రక్రియలో మోస్తరు వేడిని ఉపయోగించటం వల్ల నష్టమేమీ లేదు. విపరీతమైన వేడిని వాడితే నష్టం. స్వచ్ఛతను, విశిష్టతను కాపాడుతూ సూపర్ ఫుడ్‌ని ఉత్పత్తి చేస్తున్నాం' అని రోహన్ వివరించాడు. ఈ తోటలో దేన్నీ వృథాగా పారెయ్యటం లేదు. కొబ్బరి పొట్టును చెట్ల కింద ఆచ్ఛాదనగా వేస్తున్నారు. ఈ పంట వ్యర్థం తిరిగి మట్టిలోకి చేరుతోంది. కొబ్బరి పెంకులను యాక్టివేటెడ్ కార్బన్‌గా మార్చి తిరిగి వినియోగిస్తున్నారు. నూనె ఉత్పత్తి ప్రక్రియలో వెలువడే పిప్పితో వర్మీకం?ోస్టు తయారు చేస్తున్నారు. కొబ్బరిలోని ప్రతి భాగం పర్యావరణ వ్యవస్థలో పాత్ర పోషించేలా చూసుకోవడమే లక్ష్యమని రోహన్ చెప్పారు.

## రోజూ ఒక చెంచా..

'వర్జిన్ కొబ్బరి నూనె పొట్ట ఆరోగ్యం, జీవక్రియ, కొలెస్ట్రాల్ నిర్వహణకు తోడ్పడుతుంది. దానిలోని యాంటీఆక్సిడెంట్లు, ప్రయోజనకరమైన మీడియం--చైన్ ఫ్యాటీ యాసిడ్ అయిన లారిక్ యాసిడ్ ఇందుకు ప్రధాన కారణం. అందుకే ప్రతి రోజూ ఒక చెంచా వర్జిన్ కొబ్బరి నూనెను తీసుకుంటే ఆరోగ్యం..' అంటారు రోహన్. 'నేను వర్జిన్ కొబ్బరి నూనె తీసే పని చేస్తాను. కొబ్బరి కాయల నుంచి కొబ్బరి తీసి ముక్కలు చేసి రుబ్బుతాం. అందులో నుంచి తర్వాత ?ిలు తీస్తాం. ఇది దాదాపు ఆరు గంటల పాటు నెమ్మదిగా జరిగే ప్రక్రియ' అని ఒక కార్మికుడు చెపారు.

## వ్యవసాయ పర్యాటకం

విలువలకు నిలబడుతూ శ్రద్ధగా ఆరోగ్యదాయకమైన, ?ోషకవంతమైన వ్యవసాయోత్పత్తులను ఉత్పత్తి చేసే వ్యవసాయ క్షేత్రం పర్యాటక కేంద్రంగా కూడా పేరుగాంచుతుందనటానికి రోహన్ క్షేత్రమే ఉదాహరణ. ఆసక్తి గల వారు బుక్ చేసుకొని 2.5 గంటల వ్యవసాయ ఆధారిత అనుభవాలను చవిచూస్తున్నారు. అతిథులు కొబ్బరి తోటల గుండా నడుస్తూ విషయాలు తెలుసుకుంటారు. చెట్టు నుంచి కాయలు కోయటం దగ్గరి నుంచి నూనె తయారీ వరకు జరిగే పనులన్నిటినీ చూస్తారు. స్థానిక పదార్థాలను ఉపయోగించి గ్రామీణ మహిళలు వండిన సాంప్రదాయ గోవా భోజనంతో ఈ అనుభవం ముగుస్తుంది. 'ఇది ఎక్కువ మందిని ఆకర్షించే పర్యాటకం కాదు. జీరో వేస్ట్ క్షేత్ర నిర్వహణ, ఆరోగ్యదాయకమైన ఆహారంపై సంభాషించడానికి మేం ఒక బ్యాచ్‌లో కొద్ది మందికి మాత్రమే ఆతిథ్యం ఇస్తామ'ని రోహన్ స్పష్టం చేశారు. త్వరలో కొబ్బరితో చిరుతిండ్లను ఉత్పత్తి చెయ్యనున్నామన్నారు. టోక్యోకి చెందిన అంతర్జాతీయ పర్యాటక సంస్థ స్కాల్ ఇంటర్నేషనల్ నుంచి గుర్తింపు దక్కటం ఆనందదాయకమని ఆయన సంబరపడుతున్నారు.

# ఏఐపై అత్యంత భారీ పెట్టుబడులు

240 బిలియన్ డాలర్లకు కట్టుబాటు

ఏఐ సదస్సులో దిగ్గజాల వెల్లడి

జాబితాలో ఆర్ఐఎల్, అదానీ, గూగుల్, టాటా

## ప్రభుత్వ గణాంకాల విడుదల

ఇటీవల నిర్వహించిన 2026 ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో భారీ పెట్టుబడులకు తెరలేచినట్లు ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. ఏఐపై కార్పొరేట్ దిగ్గజాలు రిలయన్స్ ఇండస్ట్రీస్‌సహా అదానీ గ్రూప్, గూగుల్, టాటా, లైట్‌స్పీడ్ వెంచర్స్ తదితరాలు ఉమ్మడిగా 240 బిలియన్ డాలర్లు(రూ. 21.84 లక్షల కోట్లు) ఇన్వెస్ట్ చేసేందుకు కట్టుబాటును ప్రదర్శించాయి. గత నెల 16--21 మధ్య నిర్వహించిన ఏఐ సదస్సు సుమారు 6 లక్షల మంది హాజరైన అతిపెద్ద ఈవెంట్‌గా నిలుస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. 100 దేశాల నుంచి ప్రతినిధులు, 20 అంతర్జాతీయ సంస్థలు వీటిలో పాలుపంచుకున్నట్లు వెల్లడించింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫౌండేషన్ మోడళ్లు, హార్డ్‌వేర్, అప్లికేషన్లు తదితర విభాగాలలో 200 బిలియన్ డాలర్లకుపైగా ఏఐ సంబంధిత పెట్టుబడులకు కట్టుబాటు కనిపించినట్లు తెలియజేసింది.

దిగ్గజాలు ఇలా..




ఏఐ సదస్సులో డైవర్సిఫైడ్ దేశీ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏఐ ఆధారిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై 110 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసేందుకు ప్రణాళికలు ప్రకటించింది. ఏడేళ్లలో వీటిని వెచ్?ంచనున్నట్లు తెలియజేసింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 2035కల్లా 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికలు వెల్లడించింది. జనరల్ కేటలిస్ట్ ఐదేళ్లలో 5 బిలియన్ డాలర్ల ఇన్వెస్ట్‌మెంట్‌కు కమిట్‌మెంట్‌ను ప్రకటించింది. ఈ బాటలో లైట్‌స్పీడ్ వెంచర్ పార్ట్‌నర్స్ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు సిద్ధమని తెలియజేసింది. గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ కొత్తగా ఇండియా-- యూఎస్ సబ్‌సీ కేబుల్ మార్గంసహా.. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికలు వెల్లడించారు. వీటిలో విశాఖపట్టణంలోని ఏఐ హబ్ సైతం కలసి ఉంది. ఇక టాటా గ్రూప్ ఏఐ రెడీ డేటా సెంటర్ల ఏర్పాటుకు ఓపెన్‌ఏఐతో భాగస్వామ్యాన్ని ప్రకటించడం గమనార్హం! ఈ సదస్సులో దేశ సావరిన్ కంప్యూట్ సామర్థ్యాన్ని విస్తరించనున్నట్లు కీలక ప్రకటన వెలువడింది. ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా ఇప్పటికే ఏర్పాటు చేసిన 38,000 జీపీయూలకు జతగా కొద్ది వారాలలో మరో 20,000 జీపీయూలకు తెరతీయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. దీంతో నేషనల్ ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరింత పటిష్టంకానుంది. 850 ఎగ్జిబిటర్లతో 10 థిమాటిక్ పెవిలియన్లతో ఏర్పాటైన ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద ఏఐ ఎగ్జిబిషన్‌లలో ఒకటిగా నిలిచినట్లు ప్రస్తావించింది.

# పోషక లోపాలు తీర్చే చొప్ప!

## పశుగ్రాస పంటల బయోఫోర్టిఫికేషన్ పద్ధతులతో పశుపోషణలో సత్ఫలితాలు

దేశంలో పశువుల పోషకాహార లోటును పరిష్కరించడానికి పశు గ్రాస పంటల బయోఫోర్టిఫికేషన్ ఒక సమర్థవంతమైన, సుస్థిరమైన పరిష్కారం. పంటలు పెరిగే దశలోనే వాటిలో అవసరమైన పోషకాల (జింక్, ఇనుము, రాగి వంటి సూక్ష్మపోషకాల) పరిమాణాన్ని, వాటి జీవ లభ్యతను సస్యవిజ్ఞాన పద్ధతుల్లో పెంపొందించుటుడాన్నే బయోఫోర్టిఫికేషన్ అంటారు.

### బయోఫోర్టిఫికేషన్ మూడు విధాలు:

1. నేల ద్వారా ఎరువుల వినియోగం.. పొలం మట్టిలో లోపించిన పోషకాలను లేదా సూక్ష్ముపోషుకాలను నీటిలో కలిపి నేలకు అందిస్తారు.

2. పంటులపై పిచికారీ చేయడం.. ఎరువులను ద్రవరూపంలో నేరుగా మొక్కల ఆకులపై పిచికారీ చేస్తారు. దీని వల్ల మొక్కలు పోషకాలను వేగంగా గ్రహిస్తాయి.


3. సూక్ష్మజీవుల ప్రయోగం.. నేలలో ప్రయోజనకరమైన సూక్ష్మజీవులను మట్టిలో కలుపుతారు. తద్వారా మొక్కలు నేల నుంచి పోషకాలను తీసుకునే సామర్థ్యం పెరుగుతుంది.

### నత్రజని ప్రాముఖ్యత

పంట అభివృద్ధికి, పశుగ్రాస ఉత్పత్తికి నత్రజని చాలా కీలకమైన పోషకం. ఇది ప్రొటీన్లు, అమైనో ఆమ్లాలు, పత్రహరితం, ఇతర ముఖ్యమైన అణువుల నిర్మాణానికి అవసరం. నత్రజని ఎరువులు మేత నాణ్యతను, ముఖ్యంగా పొడి పదార్థం, ముడి మాంసకృత్తుల సాంద్రతను పెంచుతాయి. పరిశోధనా ఫలితాల ప్రకారం, హెక్టారుకు 25 టన్నుల పశువుల ఎరువు వాడినప్పుడు, మొక్కజొన్న గ్రాసంలో జింక్ (15.3%), రాగి (7.5%), మాంగనీస్ (28.4%), ఇనుము (15.6%) వంటి సూక్ష్మపోషకాల స్థాయిలు పెరిగాయి. నత్రజని (120 కిలోలు/హెక్టారు)ని పశువుల ఎరువుతో కలిపి వాడటం వల్ల పశు గ్రాసంలో ముడి ప్రొటీన్లు 36.56% వరకు పెరిగినట్లు పరిశోధనా ఫలితాలు వెల్లడిస్తున్నాయి.

### గొర్రెల్లో జింక్ లోపం పోయింది

మొక్కజొన్న, అలసంద వంటి పశుగ్రాస పంటల పెరుగుదలకు, అధిక దిగుబడికి జింక్ చాలా ముఖ్యం. పశుగ్రాసంలో జింక్ లోపం ఉంటే పశువుల ఎదుగుదల తగ్గటం, పునరుత్పత్తి సమస్యలు, ఎముకలు, చర్మ కణజాలం దెబ్బతినటం జరుగుతాయి. 2020లో డా.



గిరిధర్ బృందం బెంగళూరులో (ఐసీఏఆర్--ఎన్ఐఎన్‌పీ) ఒక అధ్యయనం చేసింది. జింక్ ఎరువులను నేలలో వేసి పండించిన జొన్న చొప్పను జింక్ లోపం ఉన్న గొర్రెలకు 120 రోజులపాటు ప్రయోగాత్మకంగా తినిపించారు. హెక్టారుకు 25 కిలోల జింక్ సల్ఫేట్ వేస్తే జొన్న చొప్ప దిగుబడి హెక్టారుకు 4.2 టన్నులు పెరిగింది. చొప్పలో జింక్ పరిమాణం 14.4 పీపీఎం మేర వృద్ధి చెందింది. బయోఫోర్టిఫైడ్ చొప్ప తిన్న గొర్రెల్లో జింక్ స్థాయి పెరగటంతో పాటు.. రక్తంలోని జింక్ పరిమాణం పెరిగింది. వ్యాధి నిరోధక శక్తి పెరిగింది.

### రాగితో పెరిగిన దిగుబడి

పరిశోధనల ప్రకారం, ఓట్స్ పశుగ్రాస పంటకు నేల ద్వారా హెక్టారుకు 6 కిలోల రాగి అందించడం వల్ల దాని జీవలభ్యత పెరిగి దిగుబడి మెరుగుపడింది. అలాగే, విత్తిన 60--90 రోజుల్లో ఆకులపై 0.2% రాగిని పిచికారీ చేయటం వల్ల రాగి గ్రహణ శక్తి, దిగుబడి, ప్రొటీన్స్ గణనీయంగా పెరిగాయి. డా. సి.హెచ్. రామకృష్ణ బృందం హైదరాబాద్‌లో చేసిన పరిశోధన ఫలితాల ప్రకారం.. నేలకు హెక్టారుకు 25 కిలోల చొప్పున జింక్ సల్ఫేట్‌ను సిఫారసు చేసిన ఎరువులతోపాటు దుక్కిలో వేస్తే.. పచ్చిమేతలో అత్యధిక జింక్ సాంద్రత (41.4 పీపీఎం) నమోదైంది. అలాగే, విత్తిన 15, 30, 45, 60 రోజుల తర్వాత 1% అన్నభేదిని ఆకులపై పిచికారీ చేస్తే అత్యధిక ఇనుము సాంద్రత (155.3 పీపీఎం) నమోదైంది. అంతేకాకుండా, ఈ పద్ధతులు సైలేజ్ (పాతరగడ్డి)లోని పోషక విలువలను కూడా మెరుగుపరిచాయి. అందువల్ల, ఇటువంటి బయోఫోర్టిఫైడ్ పశుగ్రాసం లేదా సైలేజ్‌ను ఎక్కువ కాలం మేతగా ఇవ్వడం వల్ల గొర్రెలలో శరీర బరువు, సగటు రోజువారీ పెరుగుదల, రక్తంలోని ఖనిజాల స్థాయిలను మెరుగుపరచవచ్చని నిరూపితమైంది. ఈ విధానం వల్ల నేల సారం పెరిగి పశుగ్రాస దిగుబడి పెరగడమే కాకుండా, ఇటు పశువుల్లో అటు మనుషుల్లోనూ ఉన్న ఖనిజ లవణాల లోపాలను సరిదిద్దవచ్చని ఈ అధ్యయనం వెల్లడించింది.

### జీవన ఎరువుల ప్రాముఖ్యత

రసాయన ఎరువులు మితిమీరి వాడకం వల్ల భూమి నిస్సారమవడమే కాకుండా, పశు గ్రాసంలో పోషుకాల సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉంది. ఈ సవాలును ఎదుర్కోవడంలో మొక్కల పెరుగుదల ప్రోత్సహించే అజోటోబాక్టర్, అజోస్పిరిలియం వంటి జాతుల జీవన ఎరువులు కీలకపాత్ర పోషిస్తాయి. జీవసంబంధమైన నత్రజని స్థిరీకరణ, ఫాస్ఫేట్ కరిగింపు, ఫైటో హార్మోన్ల ఉత్పత్తి వంటి చర్యల ద్వారా పోషకాల లభ్యతను పెంచుతాయి. ఇవి జీవసంబంధంగా నత్రజనిని స్థిరీకరించడం ద్వారా పంటల నాణ్యతను, దిగుబడిని మెరుగుపరుస్తాయి. ఈ సుస్థిర పద్ధతులను అవలంబించడం వల్ల నేల సారాన్ని కాపాడుకుంటూనే పశుపోషణను లాభసాటిగా మార్చుకోవచ్చు.

### గణనీయమైన మార్పు..

సుస్థిర వ్యవసాయ పద్ధతులతో కూడిన బయోఫోర్టిఫికేషన్ వ్యూహాల అమలు ద్వారా దేశ పశుపోషణ రంగంతోపాటు, ఆర్థికాభివృద్ధిలో గణనీయమైన మార్పు తీసుకురావచ్చు. అయితే, పశు గ్రాస పంటల బయోఫోర్టిఫికేషన్ ద్వారా మేత పోషక విలువను పెంచే పద్ధతి అమలుకు అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. నేలలోని పోషక అసమతుల్యతలు, ఉదాహరణకు అధిక ఫాస్ఫరస్ స్థ్థాయిలు జింక్ శోషణను నిరోధించడం వంటివి మొక్కల పోషక గ్రహణ శక్తిని దెబ్బతీస్తున్నాయి. వేడిగాలులు, కరువులు, వర్షపాతంలో ఒడిదుడుకులు వంటి తీవ్రమైన వాతావరణ పరిస్థితులు పంట పెరుగుదలను, పోషకాల గ్రహణను నిరోధిస్తాయి. ఆర్థిక, సామాజిక అంశాలు కూడా ఈ ప్రక్రియను ప్రభావితం చేస్తున్నాయి. సూక్ష్మపోషక ఎరువులు, అధునాతన సాంకేతికతలతో కూడిన ఖర్చులు ఎక్కువగా ఉండటం వల్ల చిన్న రైతులు ఇటువంటి నూతన వ్యవసాయ పద్ధతులను అనుసరించలేక పోతున్నారు. పశుగ్రాస పంటల బయోఫోర్టిఫికేషన్ పద్ధతులపై మరింత పరిశోధన జరగాలి. ఖర్చు--ప్రభావంపై దీర్ఘకాలిక అధ్యయనాలు అవసరం.

# చాట్‌జీపీటీని బాయ్‌కాట్ చేసిన 25 లక్షల మంది!




**అమెరికా రక్షణ శాఖతో ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో ఓపెన్‌ఏఐ సేవలపై వ్యతిరేక స్వరాలు వినిపిస్తున్నాయి. చాట్‌జీపీటీని బహిష్కరించాలంటూ ప్రతిజ్ఞకు పిలుపునిచ్చిన ఒక వెబ్‌సైట్.. ఇప్పటికే సుమారు 25 లక్షల మంది వినియోగదారులు చాట్‌జీపీటీని బాయ్‌కాట్ చేసినట్లు పేర్కొంది. 900 మిలియన్లకు పైగా వినియోగదారులను కలిగి ఉన్న ఓపెన్‌ఏఐ గత వారం అమెరికా రక్షణ శాఖతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం.. రక్షణ శాఖ తన వర్గీకృత నెట్‌వర్క్‌లో ఏఐ మోడల్‌ను అమలు చేయడానికి అనుమతి లభించింది. ఈ డీల్‌తో వినియోగదారుల అసంతృప్తి పెరుగుతోందని ఆ వెబ్‌సైట్ వెల్లడించింది. సంతకాల సంఖ్య, సోషల్ మీడియా షేర్లు, యాప్ వినియోగ డేటా ఆధారంగా ప్రజలు చాట్‌జీపీటీపై విశ్వాసం కోల్పోతున్నారని పేర్కొంది. "అమెరికన్లతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూజర్లను చాట్‌జీపీటీ నుంచి నిష్క్రమించడానికి మేము సమన్వయం చేస్తున్నాం. వినియోగదారుల చర్యల ద్వారా ఓపెన్‌ఏఐకు స్పష్టమైన సందేశం పంపవచ్చు" అని వెబ్‌సైట్ పేర్కొంది. ఇదిలా ఉండగా, సెన్సార్ టవర్ విశ్లేషణ ప్రకారం.. పెంటగాన్ నుంచి తప్పుకొన్న ఆంథ్రోపిక్ రూపొందించిన 'క్లాడ్' చాట్‌బాట్ యాప్, అమెరికాలో యాపిల్ యాప్ స్టోర్ చార్టుల్లో చాట్‌జీపీటీ యాప్‌ను అధిగమించి అగ్రస్థానానికి చేరినట్లు సమాచారం. అలాగే టెక్‌క్రంచ్ నివేదిక ప్రకారం.. గత శనివారం చాట్‌జీపీటీ మొబైల్ యాప్ యూఎస్‌లో అన్‌ఇన్‌స్టాల్‌ల సంఖ్య రోజుకు 295 శాతం పెరిగినట్లు వెల్లడైంది.**

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\